
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
ఆదివారం 26 ఫిబ్రవరి 2023




టాటా ఏసీ బోల్తా-పలువురికి గాయాలు

నవతెలంగాణ-ఖానాపురం



జాతీయ రహదారిపై టాటాఏసీ అదుపుతప్పి బోల్తా పడి పలువురికి గాయాలైన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే హైదరాబాదులోని యూసఫ్‌గూడాకు చెందిన వారు టాటాఏసీలో దుగ్గొండి మండలంలోని మైసంపెల్లిలో వేడుకకు హాజరై అనంతరం భీముని పాదాన్ని సందర్శించి తిరిగి వస్తుండగా మండల కేంద్ర సమీపంలో ఎఫ్‌సీఐ గోదాముల వద్ద టాటా ఏసీ అదుపుతప్పి బోల్తాపడడంతో 14 మందికి గాయాలు కాగా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

సభాస్థలాన్ని పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి, కలెక్టర్

నవతెలంగాణ-వేలేరు



ఈనెల27న వేలేరు మండలానికి ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రానున్న నేపథ్యంలో నిర్వహించే బహిరంగసభా స్థలాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, కలెక్టర్ సిక్తా పట్నా యక్, ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. షోడాషపల్లి శివారులో ఏనుమాముల మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మిస్తు న్న మార్కెట్ సబ్ యార్డు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ ఆకవరం శ్రీనివాసకుమార్, ఆర్డీఓ వాసుచంద్ర, జనగామ జెడ్పీ చైర్మెన్ సంపత్ రెడ్డి, ఎంపీపీ కేశిరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, సమ్మిరెడ్డి ఉన్నారు.

కరోనా సమయంలో... వాడుకున్నారు..వదిలేశారు!!



- రోడ్డున పడ్డ కార్మికులు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కరోనా సమయంలో స్వీపర్లు, ఆసుపత్రి అటెండెంట్లుగా ఎంజిఎం ఆసుపత్రిలో 60 మందిని విధుల్లోకి తీసుకున్న అధికార యంత్రాంగం వారితో మూడు నెలలు పనిచేయించుకొని తొలగించింది. తిరిగి ఎప్పుడు నియామకాల టెండర్ ఇచ్చినా మిమ్మల్నే ఉద్యోగాల్లో తీసుకుంటామని హామిని సైతం ఇచ్చారు. దీంతో గత రెండేళ్లుగా వారంతా ఆశతో ఎదురుచూస్తున్నారు. ఈలోపు ఎంజిఎం ఆసుపత్రితోపాటు కెఎంసి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోనూ ఉద్యోగాలను భర్తీ చేశారు కాని ఇచ్చిన హామి మేరకు తొలగించిన స్వీపర్లు, అటెండెంట్లను మాత్రం తీసుకోలేదు. అధికారులు ఇచ్చిన హామిలు నీటిమూటలయ్యాయి. ఇప్పటికీ ఆ కార్మికులు ఈ ఉద్యోగాల కోసం జిల్లా కలెక్టర్, ఎంజిఎం సూపరింటెండెంట్, ఆర్ఎంఓల చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారు. వీరికి హామినిచ్చిన అనంతరం పలు మార్లు ఈ ఉద్యోగాలను భర్తీ చేశారు. వీరిని మాత్రం విస్మరించారు. ఈ నియామకాల వెనుక అవినీతి దాగి వుందన్న ఆరోపణలున్నాయి. ఒక్కో ఉద్యోగానికి రూ.2-3 లక్షలు తీసుకొని ఇచ్చారన్న ప్రచారం జరుగుతుంది. ఇప్పటికైనా కష్టకాలం కరోనా సమయంలో రోగులకు సేవలందించిన మాకు ఉపాధి కల్పించాలని కోరుతున్నారు.

అది 2021 కరోనా వైరస్ ఉధృతి తీవ్రంగా వున్న సందర్భం. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది కూడా వణికిపోతున్న తరుణంలో కరోనా రోగులకు సేవలందించడానికి ఎవరూ ముందుకు రాని పరిస్థితుల్లో వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో స్వీపర్లు, అటెండెంట్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చారు. అంత భయానక పరిస్థితుల్లోనూ పలువురు ప్రాణాలకు తెగించి ఈ ఉద్యోగాల్లో చేరారు. 60 మందిని ఈ సందర్భంగా నియమించారు. నెలకు రూ.7200 వేతనంతో వీరిని నియమించారు. భవిష్యత్తులో వీరందరికీ ఉద్యోగాల్లో ప్రాధాన్యతనిస్తున్నట్లు కూడా నాడు హామినిచ్చారు. ఈ క్రమంలో వారితో 3 నెలలపాటు పని చేయించుకున్నారు. కరోనా రోగుల వార్డుల్లో పారిశుద్ధ్యం చేయడం, రోగులను ఇతర వార్డుల్లోకి తరలించడం వీరంతా చేశారు. డాక్టర్లు, సిబ్బంది భయపడుతున్న తరుణంలో వీరంతా ప్రాణాలకు తెగించి రోగులకు సేవలు చేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్ధాంతరంగా వీరిని తొలగించారు. నెలనెలా వేతనం ఇవ్వకుండా మూడు నెలల వేతనం ఒకేసారి ఇచ్చి పక్కకు తప్పించారు.

కలెక్టర్ చెప్పినా బేఖాతర్..

విధుల్లో నుండి తొలగించడంతో రోడ్డున పడ్డ కార్మికులంతా జిల్లా కలెక్టర్‌ను కలిసి మొరపెట్టుకున్నారు. జిల్లా కలెక్టర్ వారిని విధుల్లోకి తీసుకోవాలని చెప్పినా ఎంజిఎం ఆసుపత్రి అధికారులు భేఖాతర్ చేశారు. కార్మికులు స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎంజిఎం ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంఓలను కలిసినా ప్రయోజనం లేకుండాపోయింది. ఈ కార్మికులను విధుల్లో నుండి తొలగించాక పలుమార్లు నోటిఫికేషన్‌లు వచ్చినా తొలగించిన కార్మికులను తీసుకోకపోవడంలోని ఆంతర్యాన్ని బాధిత కార్మికులు ప్రశ్నిస్తున్నారు. 'ఎజైల్' కాంట్రాక్టును రద్దు చేశాక, కొత్త కాంట్రాక్టర్ రాగానే మీకు ప్రాధాన్యతనిస్తామని చెప్పిన అధికార యంత్రాంగం దాన్ని పట్టించుకోలేదు. దీంతో సదరు కొత్త కాంట్రాక్టర్ సైతం తొలగించిన కార్మికులను పక్కనపెట్టి కొత్తవారిని నియమించడం గమనార్హం.

ఆ ప్రజాప్రతినిధి సన్నిహితుడే దళారీ..

స్థానిక ప్రజా ప్రతినిధికి చెందిన ఒక వ్యక్తి, కొత్త కాంట్రాక్టర్ పెట్టుకున్న సూపర్‌వైజర్ కనుసన్నల్లోనే ఈ నియామకాలు జరుగుతుండడం గమనార్హం. ఒక్కో పోస్టుకు రూ.2-రూ.3 లక్షలు తీసుకొని కొత్తవాళ్లను నియమించినట్లు ప్రచారం జరుగుతుంది. కొత్త టెండర్లు రాగానే మీకే ప్రాధాన్యతనిస్తామని చెప్పిన అధికారులు మాట తప్పారు. కొత్త గుత్తేదారు 30 మంది కొత్తవాళ్లను భర్తీ చేసుకున్నారు. తొలగించిన 60 మందిలో కేవలం 8 మందిని మాత్రమే కొత్త గుత్తేదారు తీసుకున్నారు. మిగతావారిని పక్కనపెట్టేశారు. దీంతో వారంతా ఎమ్మెల్యే, అధికారుల చుట్టు తిరుగుతున్నారు.

విధుల్లోకి తీసుకోవాలి.. : గోర్కటి కవీందర్

కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పారిశుద్ధ్య పనులు చేసిన మమ్మల్ని అర్ధాంతరంగా తొలగించి రోడ్డున పడేశారు. తీసుకునేటప్పుడు కొత్త టెండర్‌లో మీకే ప్రాధాన్యతిస్తామని చెప్పి తొలగించి అనంతరం మమ్మల్ని పట్టించుకోవడం లేదు. ప్రాణాలకు తెగించి పనిచేసినందుకు ఇదేనా మాకు చేసే న్యాయం ? ఎమ్మెల్యే, కలెక్టర్, సూపరింటెండెంట్‌ను ఎవరినీ కలిసినా మాకు న్యాయం చేయడం లేదు. ఇప్పటికైనా మాకు ఎంజిఎం ఆసుపత్రి, కెఎంసి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మాకు ఉద్యోగావకాశం కల్పించాలి.



భూ తగాదా కేసులు...

పారదర్శకంగా నిర్వహించాలి

పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పోలీసు స్టేషన్‌కు వచ్చే భూ తగాదా కేసుల్లో పారదర్శకంగా నిర్వహించాలని వరంగల్ పోలీసు కమిషనర్ ఎ.వి. రంగనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం హన్మకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయంలోని సెనేట్ సమావేశ ప్రాంగణంలో నేర సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021 నుండి పెండింగ్‌లో వున్న కేసులను తక్షణమే పరిష్కరించాలన్నారు. విచారణ నిమిత్తం పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించొద్దని, శాంతి భద్రతలకు సంబంధించి ప్రజలకు అభద్రతభావం కలుగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరముందన్నారు. ముఖ్యంగా విజువల్ పోలీసులలో భాగంగా అధికారులు, సిబ్బంది కీలక సమయాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ విధులు నిర్వహించాలన్నారు. నేరస్తులను గుర్తించడంతోపాటు నేర నియంత్రణ కోసం ఆకస్మిక తనిఖీలు చేయాలన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేసే రౌడీ షీటర్లపై నిఘా పెట్టాలన్నారు. కమిషనరేట్ పరిధిలో గుడుంబా తయారీకి అవసరమైన ముడి పదార్థాల అమ్మకాలు, రవాణా కూడా నియంత్రించాలన్నారు. మహిళలకు సంబంధించిన నేరాలపై వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలన్నారు. వాహన రిజిస్ట్రేషన్ నెంబర్ లేకుండా, మార్ఫింగ్ చేసినవాహనదారులపై చీటింగ్ కేసులను నమోదు చేయాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపే వాహనదారుల వాహనాలను సీజ్ చేసి, మైనర్ డ్రైవర్‌లు, వాహన యజమానులపై ఛార్జ్‌షీట్ వేయాలన్నారు. ఈ సమావేశంలో డిసిపిలు ఎండి బారీ, కరుణాకర్, సీతారాం, మురళీధర్, అదనపు డిసిపిలు పుష్పా, సంజీవ్, సురేష్‌కుమార్‌తోపాటు ఏసిపిలు, ఇన్స్‌పెక్టర్లు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యం : అరూరి

రూ.8 కోట్లతో పనులను ప్రారంభించిన కలెక్టర్ గోపి, ఎమ్మెల్యే అరూరి రమేష్



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రం మున్సిపాలిటీగా తీర్చిదిద్ది అభివృద్ధే లక్ష్యంగా ప్రత్యేకనిధులతో పనులు చేపడుతున్నామని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. శనివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో రూ.8కోట్లతో చేపట్టిన సెంట్రల్ లైటింగ్, డివైడర్, మౌలిక వసతులు, పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ బీ.గోపితో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే రమేష్ ప్రారంభించారు. అంతకుముందు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఆంగోత్ అరుణ అధ్యక్షతన నిర్వహించిన వర్ధన్నపేట పురపాలక సంఘం 2023-24 వార్షిక బడ్జెట్ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వర్ధన్నపేట పురపాలక సంఘం రూ.2కోట్ల 85లక్షల 30వేలతో ప్రతిపాదించిన 2023-24 వార్షిక బడ్జెట్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమెదించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్ధన్నపేట పురపాలక సంఘం ఆదాయ వనరులను పెంపొందించుకునేందుకు ప్రణాళికలు సిద్ధంచేయాలని సూచించారు. పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, పట్టణ పరిధిలో నిర్మించే భవనాలకు ప్రభుత్వ నిబంధనల మేరకు విధిగా అనుమతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణంలో పారిశుధ్యం, పచ్చదనంకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. మున్సిపల్ సిబ్బంది అంకితభావంతో పని చేసి పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని కోరారు. మున్సిపల్‌పాలకవర్గం, అధికారులు సమన్వయంతో ప్రణాళికబద్ధంగా పనిచేయడంతోపాటు, ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని తెలిపారు.

మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో పట్టణ అభివద్ధికి మరింత కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్విని తనాజీ వాకడే, వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్ రెడ్డి, వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ గొడిశాల రవీందర్, కౌన్సిలర్లు తోటకూరి రాజమణి, కొండేటి అనిత, సరిత, పూజారి సుజాత, కోదాటి పద్మ, తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ, సమ్మెట సుధీర్, కో-ఆప్షన్ సభ్యులు అజీమ్, జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, మున్సిపల్ అధికారులు కిరణ్,శంకర్,అయిలయ్య, మురళీ,క్రాంతి, సాంబలక్ష్మీ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రాథమిక స్థాయి ప్రమాణాలు విద్యార్థులు సాధించాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ-సుబేదారి



ప్రాథమికస్థాయి విద్యా ప్రమాణాలు విద్యార్థులు సాధించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తొలిమెట్టు, మనఊరు-మనబడిపై జిల్లాస్థాయి సమీక్ష సమావేశం కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తొలిమెట్టు అమలులో నోడల్ అధికారులు శ్రద్ధ వహించాలని,మన ఊరు మన బడి పనుల్లో వేగంపెంచాలని, ఇంజనీరింగ్ అధికా రులతో సమీక్ష చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లాసెక్టోరల్ అధికారులు, మండల నోడల్ అధికారులు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, డిపిఎంయు సభ్యులతో ఆమె సమావేశం నిర్వహించి జిల్లాలో తొలిమెట్టు అమలు తీరును మండలాల వారీగా సమీక్షించారు. మండల నోడల్ అధికారులు, ప్రతినెల పాఠశాలలను సందర్శిస్తూ ఉపాధ్యాయుల బోధనా తీరును గమనిస్తూ, విద్యార్థుల ప్రగతిని పరిశీలించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం ఆశించిన అభ్యసన సామర్థ్యాలు విద్యార్థులు అందుకోవడానికిఇబ్బందులు ఏమిటి, వాటిని ఎలా పరిష్కరించాలి అనే వాటి పై మండల తొలిమెట్టు నోడల్ అధికారులను అడిగి తెలుసుకుని తగుసూచనలు చేశారు. ప్రాథమిక విద్యపై నిర్లక్ష్యం వహించవద్దని, ప్రతి పాఠశాలలో పాఠ్యప్రణాళిక, బోధనోపకరణాలు అనేటివి తప్పనిసరిగా ఉపయోగించాలని తెలిపారు. ఏయే పాఠశాలలు మంచిగా పనిచేస్తున్నాయి, తొలిమెట్టు కార్యక్రమం నిర్లక్ష్యానికి గురవుతుందో మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు.

అలాగే పదవ తరగతి విద్యార్థులపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఎక్కువ 10/10 జిపిఏలు సాధించడానికి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దృష్టి పెట్టేలా తగు సూచనలు చేశారు. తల్లితండ్రుల సమావేశాలలో విద్యార్థుల ప్రగతిని ప్రదర్శింపచేయాలని, పాఠశాలలను సమాజానికి దగ్గరగాఉంచితే ఉత్తమ ఫలితాలు సాధించ వచ్చు అని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ మహమ్మద్ అబ్దుల్‌హై మండల నోడల్ అధికారులకు, కాంప్లెక్స్ నోడల్ అధికారు లకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ ఏ. శ్రీనివాస్, ప్లానింగ్ కోఆర్డినేటర్ పోరెడ్డి శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారులు ఈసారి రవీందర్, రామ్ కిషన్ రాజు, రమాదేవి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పేదల స్థలాలను 58 జీఓ ప్రకారం క్రమబద్ధీకరించాలి

సీపీఐఎం రంగశాయిపేట కమిటీ కార్యదర్శి మాలోతు సాగర్

నవతెలంగాణ-మట్టెవాడ



రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 59 జీవో ప్రకారం ప్రభుత్వ భూములు క్రమబద్ధీకరించినట్లుగానే పేదల కోసం తీసుకొచ్చిన జీవో నెం.58 ప్రకారం పేద గుడిసెవాసుల స్థలాలను క్రమబద్ధీకరించాలని సీపీఐ ఎం రంగసాయిపేట ఏరియా కార్యదర్శి మాలోతు సాగర్ డిమాండ్ చేశారు. నాయుడు పంపు సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.59 ప్రకారం ప్రభుత్వ భూములను క్రమబద్ధికరించాలని చూస్తుందని దానితోపాటుగా 58జీవో ను రాష్ట్ర ప్రభుత్వం గతంలో తీసుకొచ్చిందని దానికి కారణం తెలంగాణ రాష్ట్రం లో పేదల చేతుల్లో 125 గజలు ప్రభుత్వ భూములు క్రమబద్ధీకరించడం 58 జీవో ఉద్దేశం అని ప్రభుత్వ భూములు క్రమబద్ధీకరించడం కంటే ముందు పేదల గుడిసెల భూములను పట్టాలివ్వాలని అన్నారు. ఇప్పుడే కాదు గత ప్రభుత్వాల తో వామపక్షాలు ప్రధానంగా సిపిఎం పార్టీ ఉద్యమాలు పోరాటలను ఈ రాష్ట్రం లో ఆ నిర్వహించిన ఫలితంగా ఈ రాష్ట్ర ప్రభుత్వాలు 58,59 జీవోలు తీసుచింది రాష్టం లో పేదల చేతులో వున్నా భూములని క్రమభద్దీకరించాలని కోరారు కానీ 59 జీవోలో అదైతే భూములు ఉన్నాయో వాటిని రియల్ ఎస్టేట్ వ్యాపారాల కట్టబెట్టి పేదలు వేసుకొని నివాసం వాటిపైన నిర్బందాలు చేయడం సరి కాదని వెంటనే పేదల చేతుల్లో ఉన్నటువంటి ప్రభుత్వ భూములకి రెగ్యులైజేషన్ చెయ్యాలని ప్రభుత్వంని కోరారు వరంగల్ లో సుమారు 25 వేల కుటుంబాలు సొంత ఇండ్లు లేక గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారనీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు నేరవేర్చాలని కోరారు. జక్కాలోద్ది ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు 58 జీవో ప్రకారం గా పట్టాలిచ్చి పక్కా గహాలు కట్టి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్న ఎన్నికల్లో ఇచ్చినటువంటి వాగ్దానం ఇప్పటివరకు నెరవేర్చలేదు డబల్ బెడ్ రూమ్ ఇల్లు 100 గ అన్నారు.జాల ఖాళీ స్థలాలు ఉన్న పేదలకు 5 లక్షల ఇవ్వాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ హామీ ఇచ్చారనీ అమీలు అమిలుగానేగ మిగిలిపోయాయినీ నెరవేర్చాలని కోరారు. నిరుపేదలందరూ ఇళ్ల కిరాయిలు కట్టలేక చేసుకుందామంటే పని లేక, ఉద్యోగం లేక ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోక పోవడం ఏంటని ప్రశ్నించారు నిరుపేదలకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని తక్షణమే నెరవేర్చాలని గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు 58 జీఓ ప్రకారంగా పట్టాలిచ్చి పక్కా గహాలు కట్టివాలని డిమాండ్ చేశారు. లేని ఎడలదశలవారీగా ఆందోళన ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం వరంగల్ జిల్లా రంగశాయిపేట ఏరియా కమిటి సభ్యులు గణేపాక ఓదెలు, మాలోతు ప్రత్యుష, డి.సాంబమూర్తి, ఎం.జ్యోతి, కేవీపీఎస్ ఏరియా కమిటీ కార్యదర్శి ఉసిల్లకుమార్, సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు, పార్టీ శాఖ కార్యదర్శులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకిచ్చిన హామీలను మరిచిన రాష్ట్ర ప్రభుత్వం

రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మారుస్తున్నారు

హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

నవతెలంగాణ-కాజీపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి పాలన సాగిస్తున్నారని, దేశంలో తెలంగాణను ధనిక రాష్ట్రంగా మారుస్తామని చెప్పి అప్పుల రాష్ట్రంగా మారుస్తున్నారని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. కాజీపేట మండలం 62వ డివిజన్ పరిధిలోని సోమిడి నందు శక్తి కేంద్రం ఇంచార్జ్ జిల్లా ఉపాధ్యక్షులు చిర నర్సింగ్ గౌడ్ అధ్యక్షతన ప్రజా గోస బిజెపి భరోసా శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్ శనివారం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హాజరయ్యారు. మొదట ఆయన కాజీపేట పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సమావేశం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు అబద్ధపు మాటలు చెబుతూ మోసం చేస్తూ పాలన సాగిస్తున్నారు. ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి కార్నర్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలకు ఇస్తానన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు, మొదట్లో స్థలం ఉన్న వారికి ఇండ్ల నిర్మాణం కొరకు ఐదు లక్షలు, చివరకు మూడు లక్షల ఇస్తామని చెప్పి నేటికీ ఒక్కరికి ఇవ్వలేదు ప్రస్తుతం పెరుగుతున్న ధరలతో మూడు మూడు లక్షలతో ఇళ్ల నిర్మాణం ఏ విధంగా జరుగుతుందనేది రాష్ట్ర ప్రభుత్వమే ప్రజలకు చెప్పాలన్నారు. రైతులకు రుణమాఫీ చేయకుండా మోసం చేస్తున్నారు. మద్యం అమ్మకాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం 40,000 కోట్లు ఆదాయం పొందుతుందన్నారు. రాష్ట్ర అభివద్ధి చెందాలంటే బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రావు పద్మ, జిల్లా ఇంచార్జి వి.మురళీధర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే మర్తినేని ధర్మారావు, రాకేష్ రెడ్డి, నాయకులు గుంటి కుమారస్వామి, కరుణాకర్, రాజేందర్, రాజు, సుధీర్ బాబు, వేణు, గోపాల్, చిరంజీవి, సతీష్ కుమార్, సంతోష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే నగర అభివృద్ధి

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే వరంగల్ నగర అభివద్ధి జరుగుతుందని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఖిలా వరంగల్ పడమరకోటలో కొప్పుల క్రాంతి ఆధ్వర్యంలో జరిగిన శక్తి కేంద్రం కార్నర్ మీటింగ్ కు హుజరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, బిజెపి సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అందుతున్న సంక్షేమ పథకాలలో కేంద్ర ప్రభుత్వ వాటా ఉందన్నారు. గత మూడు సంవత్సరాలుగా రేషన్ బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వమే అందిస్తుందన్నారు. వరంగల్ నగరాన్ని అన్ని విధాల అభివద్ధి చేసే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీ పథకంలో చేర్చి నిధులు కేటాయిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తన వాటా నిధులు కేటాయించడం లేదని అందువల్లే నగర అభివద్ధి పనుల్లో జాప్యం జరుగుతుందని అన్నారు. వరంగల్ నగర అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా రూ.300 కోట్ల నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చినెరవేర్చలేదన్నారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి తగిన విధంగా బుద్ధి చెప్పి బిజెపిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, సీనియర్ నాయకులు అచ్చ విద్యాసాగర్, పిట్టల కిరణ్, చంద్రమోహన్, రాజేందర్, మహేష్ పాల్గొన్నారు.

'ఐడియల్' లో ఉత్సాహంగా

కిడ్స్ టాలెంట్ ఎక్స్‌పో



- ఆకట్టుకున్న ఎగ్జిబిట్స్
- ప్రతిభను చాటిన విద్యార్థులు



నవతెలంగాణ-సుబేదారి

హన్మకొండ జులైవాడలోని ఐడియల్ స్కూల్‌లో శనివారం నిర్వహించిన కిడ్స్ టాలెంట్ ఎక్స్‌పో ఉత్సాహంగా జరిగింది. విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్స్ ఆహుతులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచి వివిధ మోడల్స్‌ను తయారుచేసి, వాటి గురించి వివరించి ప్రశంసలు అందుకున్నారు. ఈ ఎక్స్‌పోలో అన్ని సబ్జెక్ట్స్‌కు సంబంధించిన వివిధ ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఇంగ్లీష్, తెలుగు, హిందీ భాషలను సంబంధించిన వ్యాకరణాలకు సంబంధించిన అంశాలను వివిధ మోడల్స్‌లో ప్రదర్శించి వివరించారు. ట్రాఫిక్ అవేర్‌నెస్, రేయిన్ వాటర్ హార్వెస్టింగ్, డ్రిప్ ఇరిగేషన్, సోలార్ సిస్టం, గణితశాస్త్ర సూత్రాలకు సంబంధించిన ఎగ్జిబిట్లు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సయ్యద్ సర్ఫరాజుద్దీన్ మాట్లాడుతూ ఐడియల్ విద్యార్థులు అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొని విజేతలుగా నిలిచారన్నారు. ఐఐటి ఒలంపియాడ్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని, శాంతి సంఘం, వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ షుజావుద్దీన్ ఫెరోజ్ మాట్లాడుతూ గత 48 సంవత్సరాలుగా తక్కువ ఫీజులతో అత్యుత్తమ విద్యను అందించడం జరుగుతుందన్నారు. కేవలం చదువులోనే కాకుండా అన్ని రంగాల్లో అత్యున్నత ప్రతిభ సాధించే విధంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. టాలెంట్ ఎక్స్‌పో విజయవంతం కోసం కృషి చేసిన విద్యార్థుల్ని, ఉపాధ్యాయులను యాజమాన్యం అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



మూడు రోజులు నీటి సరఫరా బంద్



నవతెలంగాణ-వరంగల్

ధర్మసాగర్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద గల 60 ఎంఎల్‌డి పైప్‌లైన్ లకు సంబంధించిన పనులు మిషన్ భగీరథ అధికారులచేనిర్వహించనున్న క్రమంలో ఫిబ్రవరి 28, మార్చి 1, 2న బల్దియా పరిధిలోని వరంగల్ అండర్ రైల్వే జోన్ పరిధిలో గల అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా నిలిపి వేయబడుతున్నందున ఈ ప్రాంతాల వాసులకు ఈ ఫిల్టర్ బెడ్ల పరిధిలో 3రోజుల పాటు నీటి సరఫరా జరగదని, ప్రజలు సహకరించాలని బల్దియా ఈఈ బిఎల్.శ్రీనివాసరావు తెలిపారు.







రైతులకు సబ్సిడీ కరెంట్ మోటర్ల పంపిణీ



చెన్నారావుపేట : మండల పరిదిలోని తిమ్మరాయన్ పహడ్ గ్రామానికి చెందిన పుట్టి భాస్కర్‌కు సబ్సిడీ టెక్స్ మో కరెంట్ మోటర్‌ను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిఆదేశాల మేరకు జెడ్పీటిసి పత్తి నాయక్, బిఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కష్ణ రెడ్డి, జిల్లా కోఆప్షన్ మహ్మద్ రఫీ చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు కుండే మల్లయ్య, మండల కార్యదర్శి అనుముల కుమారస్వామి,తిమ్మరాయన్ పహడ్ రైతు సమన్వయ కమిటీ గ్రామ అధ్యక్షుడు కొండవీటి ప్రదీప్ కుమార్, ఎంపీటీసీ దారవత్ శ్రీను,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాలు బలోపేతం కావాలి

ఉమ్మడి జిల్లా సెమినార్‌లో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ- హన్మకొండ

రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బలోపేతానికి ప్రతీఒక్కరూకృషి చేయాలని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శనివారం హన్మకొండలోని ల్యాండ్‌మార్క్ కన్వెన్షన్ హాల్లో కాకతీయ సహకార శిక్షణ కేంద్రం వారి సౌజన్యంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు బలోపేతం అనే అంశంపై వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులకు సహకార నాయకులు,అధికారులకు జిల్లాస్థాయి సెమినార్‌కు ముఖ్యఅతిథిగా హాజరైన వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత సీఎం కేసీఆర్ చొరవతో సహకార సంఘాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు.చారిత్రాత్మకమైన నగరంలో డీసీసీబీ బ్యాంక్ కల్పలత,సూపర్ బజార్ త్రిచక్ర సహకార సంఘంలు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఇలాంటి సెమినార్లు మరెన్నో నిర్వహించాలని సహకార సంఘాలను బలోపేతం చేయడానికి తన వంతు సాయం ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ వ్యవసాయదారులకు ఎంతో ఉపయోగపడే సహకార సంఘాలను రైతులు ఆదరించాలని కోరారు.

తెలంగాణరాష్ట్ర సాగర్ యూనియన్ జెంట్ రిజిస్ట్రార్ బి.అరుణ మాట్లాడుతూ సహకార సంఘాల బలోపేతం కొరకు తగిన చట్టపరమైన, సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేయడానికి కావలసిన సమాచారం, వనరుల సమీకరణ, వ్యాపార అభివృద్ధి, ప్రణాళికలు ఏకత మానవవనరుల విధానం, సంఘాల ఆర్థిక పరిపుష్టికి తీసుకోవలసిన చర్యలు అంశాలు సమకూర్చి చట్టానికి బైలాకు లోబడి పాలకవర్గ సభ్యులు సంఘ నిర్వహణలో ఎలామసులుకోవాలో చర్చించే ప్రయత్నం సెమినార్ ద్వారా జరుగుతుందని ఇలాంటి వేడుకలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ గుగులోతు రామస్వామినాయక్, జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసర్ లు నాగేశ్వరరావు,సంజీవరెడ్డి, కురుషీద్, మాడిశెట్టి కిరణ్ కుమార్, టిసిజీవో ప్రెసిడెంట్ జగన్ మోహన్ రావు, ఆఫీసర్ చిన్న రావు, ప్రాథమిక సహకార సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నిర్విరామ కృషి ఫలితంగా పెరిగిన సాగువిస్తీర్ణం : పెద్ది



నవతెలంగాణ-నర్సంపేట

వ్యవసాయాభివృద్ధికై నిర్విరామంగా కృషి చేయడం వల్లనే నియోజకవర్గంలో సాగువిస్తీర్ణం పెరిగి రైతులు అధిక దిగుబడులు సాధించగలుగుతున్నా రని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం క్యాంప్ కార్యాలయ ఆవరణంలో ఉద్యానవన శాఖచే 300 మంది రైతు లబ్దిదారులకు సబ్సిడీ పంప్‌సెట్‌లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో గోదావరిజలాలతో సాగు నీటి వనరులు సమృద్ధిగా పెరిగాయన్నారు. పాకాల, రంగయ చెరువు ప్రాజెక్టుల ద్వారా రెండు పంటలకు సాగునీటిని అందిస్తున్నట్లు తెలిపారు. మునుపెన్నడు లేని విధంగా అధిక పంటఉత్పత్తులను సాధించారన్నారు. పంట దిగుబడులను నిల్వ చేసుకొనేందుకు లక్ష మెట్రిక్ టన్నుల గోదాములను నిర్మించామని చెప్పారు. రైతు సంక్షేమమే ప్రధానధ్యేయంగా సీఎం కేసీఆర్ 24గంటల విద్యుత్‌ను అందించారని ఇటీవల పలు సాంకేతిక కారణాల వల్ల సరఫరాలో కొంత అంతరాయం ఏర్పడిందన్నారు. దీనిని కొన్ని పార్టీలు రైతులను తప్పుదోవ పట్టించేందుకు యత్నించారన్నారు. రైతుపక్షాన ఏనాడు ఆలోచనచేయని వారు ప్రభుత్వాన్ని విమర్శలు చేయడం వచ్చే ఎన్నికల్లో పబ్బం గడుపుకోవడం కోసమేనని విమర్శించారు. ప్రజలు ఆపదలో ఉంటేఅందుబాటులో లేనివారు నేడు పల్లెల్లో తిరుగుతూ కపటప్రేమను చూపిస్తున్నారని ఎద్దేవ చేశారు. చవకబారు విమర్శలు చేసే వారు ప్రజల్లో చులకనకాకతప్పదని హితువు పలికారు.

మరో వైపు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుందని, రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులను విడుదల చేయకుండా తొక్కిపడుతుందన్నారు. రైతులు కేంద్రం అవలంభిస్తున్న కక్ష్య సాధింపు చర్యలను తిప్పుకొట్టే సమయం ఆసన్నమైందన్నారు. సీఎం కేసీఆర్, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రత్యేక చొరువతో విద్యుత్ సబ్సిడీ పంప్ సెట్‌ల పథకం నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికచేశారని తెలిపారు. ఫలితంగా 5010 యూనిట్‌లు మంజూరు కాగా రూ.7.51 కోట్ల సబ్సిడీ విడుదలైందని చెప్పారు. ఇప్పటి వరకు 2,589 పంప్‌సెట్‌లు రైతులకు పంపిణీ చేశామని దరఖాస్తు చేసిన వారికి త్వరలోనే ఈ యూనిట్‌లను అందజేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి రాష్ట్ర డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, ఎంపీపీ, జెడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మన్‌లు, రైతు సమన్వయ సమితి బాధ్యులు, సర్పంచ్, ఎంపీటీసీ తదితర ప్రజాప్రతినిధులు, ఉద్యానవన అధికారులు, నియోజకవర్గంలోని లబ్ధిదారులు పాల్గొన్నారు.

బంగారు పతక విజేత నితీష్‌కు ఘనస్వాగతం



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలం లోని గోపాల్పూర్ గ్రామానికి చెందిన పెండ్యాల సమ్మయ్య -సంధ్య కుమారుడు నితీష్ నేపాల్ లో జరిగిన ఇంటర్నేషనల్ పారా త్రోబాల్‌లో రాణించి గోల్డ్ మెడల్ సాధించి గ్రామానికి విచేస్తున్న సందర్భంగా ఎల్కతుర్తి చౌరస్తాలో స్థానికులు ఘనస్వాగతం పలికారు. గ్రామ యువత, సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి ఎల్కతుర్తి బస్ స్టాండ్ సర్కిల్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు పూలమాల వేసి బైక్ ర్యాలీని ప్రారంభించారు.నితీష్‌కి గ్రామప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో దివంగత మాజీ ఎమ్మెల్యే వెంకట్‌రావు విగ్రహానికి పూల వేసిన అనంతరం మాట్లాడుతూ నితీష్ ని గోల్డ్ మెడల్ సాధించి తల్లిదండ్రులకి,గ్రామానికి పేరు తీసుకుని రావాలన్న నా మాటని నిలబెట్టిన నితీష్ ని చూస్తే ఈరోజు గర్వంగా, ఆనందంగా ఉందన్నారు. నితీష్ ఇలానే ఇంటర్నేషనల్ స్థాయిలో రాణించి పై స్థాయికి ఎదగాలని, నా వంతుగా తోడ్పాటు ఎప్పటికి ఉంటుంది అన్నారు. నితీష్ మాట్లాడుతూ నా టోర్నమెంట్‌కి మొత్తం స్పాన్సర్ చేసిన మంజులక్క , కోచ్ లకి, గ్రామ యువతకి ధన్యవాదములు తెలిపారు..ఈ కార్యక్రమంలో తిరుపతి రావు గోపాలపూర్ యువత, మంజులక్క యువసేనా సభ్యులు, మహిళలు తదితరులున్నారు.

అంబేద్కర్ జీవిత చరిత్ర నృత్య రూపకం



నవతెలంగాణ-వేలేరు

మండల కేంద్రం వేలేరులో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జీవిత చరిత్ర, సంఘం, శరణం, గచ్చామి, ప్రజాసంఘాల వేదికఆధ్వర్యంలో నృత్య రూపకం ప్రజా సంఘాల వేదిక వేల్పుల రవి ఆధ్వర్యంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే నత్యరూపకాన్ని 20 మంది కళాకారులు శుక్రవారం సాయంత్రం జెడ్పిహెచెస్ వేలేరు మైదానంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ ఆర్ట్స్అకాడమీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంజగ్గరాజు, టీమ్ కెప్టెన్ ఎం.సురేష్, మేనేజర్ ఎం.ప్రశాంత్, చిరంజీవి, రాజు, కే.గోపి, ఎం.రోజా, సిహెచ్.సంధ్య, అతి థిగా వేలేరు ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, సీపీఎం మండల బాధ్యులు వేల్పుల రవి, డీబీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొయ్యడ కిరణ్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బొల్లం రాజు, జిల్లెల నారాయణ, సురేష్, జోడు మంతల కిరణ్, విద్యార్థులు, సామాజిక సంఘాలు, అభ్యుదయవాదులు, స్థానిక ప్రజానీకం ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడి మృతి



నవతెలంగాణ-ఐనవోలు

మండల కేంద్రం లో నకరకంటి రాజయ్యగౌడ్ అనే గీతకార్మికుడు వృత్తిలో భాగాంగా తాడి చెట్టు ఎక్కే క్రమంలో శనివారం ప్రమాదవశాత్తు జారిపడి మృతిచెందారు. తెలంగాణ గౌడసంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.మరణించిన గీత కార్మికుని కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

మత్స్య సొసైటీ ఎన్నికల బరిలో 39 మంది అభ్యర్థులు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల బరిలో 39 మంది అభ్యర్థులు నిలిచినట్లు ఎన్నికల అధికారి విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. శనివారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు కొనసాగగా, 42 మంది అభ్యర్థులలో ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు తెలిపారు. దీంతో 9 డైరెక్టర్ స్థానాలకుగాను 39 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచినట్లు తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో సాయంత్రం ఐదు గంటలకు అభ్యర్థులకు కేటాయించిన ఎన్నికల చిహ్నాలతో కూడిన జాబితాను ఎన్నికల అధికారి విజయభాస్కర్‌రెడ్డి విడుదల చేశారు. తుది జాబితాను ఎన్నికలు నిర్వహించే పెద్దకొడపాక రైతు వేదిక గోడలకు అంటించారు.

దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణికి 6 దరఖాస్తులు



నవతెలంగాణ-సుబేదారి

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రజావాణి కార్యక్రమానికి 6 దరఖాస్తులు వచ్చాయని వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు పంపించి సత్వరచర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి యం.సబిత సూచించారు. ఇందులో 1 దరఖాస్తు వ్యక్తిగత రుణాల కోసం, 1 దరఖాస్తు దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకోసం, 2దరఖాస్తులు సదరం సర్టిఫికెట్ కోసం, 1 దరఖాస్తులు ట్రేడ్‌లైసెన్స్ కోసం, 1దరఖాస్తు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కోసం, సమర్పించారని జిల్లా సంక్షేమ అధికారి ఎం.సబిత తెలిపారు. కార్యక్రమంలో డీఎమ్, హ చ్‌ఓ , డిఈఓ అబ్దుల్ హై,బిసీడబ్లు ఎజాస్ అహ్మద్, డిఆర్డివో శ్రీనివాస్ కమార్,ఆర్, బి రవీంద్ర,రవీందర్ సిహెచ్‌వో, ఎస్సి కార్పేరేషన్ ఈడి మాధవిలత, అనితా రెడ్డి, మెప్మా రజిత , దివ్యాంగులు, సిడిపివో మధురిమ , భాగ్యలక్ష్మీ , స్వరూప , బీఆర్పీ కోఆర్డినేటర్ శిరీష, సఖి లీగల్ కౌన్సలర్ శ్రీదేవి, జెపి రేవంత్ బాబు, ఎఫ్ఆర్వో రవి క్రిష్ణ, దివ్యాంగుల జేపిసి కన్వీనర్ నల్లెల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల ప్రత్యేక ప్రజావాణి కలెక్టర్ అధ్యక్షతన జరగాలి



నవతెలంగాణ-సుబేదారి

వికలాంగుల ప్రత్యేక ప్రజావాణి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరుగాలని హనుమకొండ జిల్లా విజాక్ కన్వీనర్ నల్లెల్ల రాజయ్య అన్నారు. వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్వర్యంలో 2016-వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం ప్రతినెలలో నాలుగవ శనివారం వికలాంగుల ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం తప్పనిసరిగా జిల్లాకలెక్టర్ అధ్యక్షతన జర గాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా మహిళా శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారిణి సబిత కు అందజేసినట్లు రాజయ్య తెలిపారు. ప్రత్యేక ప్రజా వాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గైరాజరు కావడం విచారకరమన్నారు. జిల్లా కలెక్టర్ గైరాజరు వల్ల వికలాంగుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత తగ్గి పోతున్నదనీ ఇప్పటికైనా భవిష్యత్‌లో జరిగే ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమానికి తప్పని సరిగా ఒక గంట సమయాన్ని కేటాయించి హాజరు కావలసిందిగా వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ విజ్ఞప్తి చేస్తుందన్నారు. డిసెంబర్ 3న జరిగిన ప్రపంచ వికలాంగుల దినోత్సవం రోజున వికలాంగుల ఆత్మగౌరవానికి భంగం కలిగించిన జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ ఉద్యోగి వెంకట్రాంపై 2016-వికలాంగుల హక్కులచట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని రెండుసార్లు ప్రత్యేక ప్రజావాణీలో వినతిపత్రాలు సమర్పించినా కూడా చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించిన జిల్లా సంక్షేమ అధికారిపై సబితపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను డిమాండ్ చేస్తున్నామన్నారు.

కార్యక్రమంలో తెలంగాణ నిరుద్యోగ వికలాంగుల సంఘం అధ్యక్షులు శాన మహేందర్ కోశాధికారి జి.శ్రీకాంత్,ముఖ్య సలహాదారులు భీమవరపు ధనుంజయ్ కుమార్ పాల్గొన్నారు.

అనుమతి లేని వెంచర్‌లో ప్లాట్లు కొనుగోలు చేయవద్దు

హెచ్చరిక బోర్డులను అమర్చిన అధికారులు



నవతెలంగాణ-నర్సంపేట

అనుమతి లేని వెంచర్‌లో ప్లాట్లు కొనుగోలు చేయవద్దని నర్సంపేట మున్సిపల్ కమిషనర్ నాయిని వెంకటస్వామి అన్నారు. 'నవతెలంగాణ దిన పత్రికలో ప్రచురితమైన 'అసైన్డ్ భూముల్లో వెంచర్లు' కథనంపై మున్సిపల్ అధికారులు స్పందించారు. కమిషనర్ ఆదేశాలమేరకు టీపీఎస్ సునీల్, సిబ్బంది బందం మాధన్నపేటపేట రోడ్ సర్వే నెంబర్ 111/1లోని అసైన్డ్ భూముల్లో అక్రమ వెంచర్ వద్ద హెచ్చరిక బోర్డు లను అమర్చారు.. దీంతో పాటు మహబూబాబాద్ రోడ్డు పక్కన పసునూరు కాల్వ వద్ద అనుమతి లేని వెంచర్, ద్వారకపేటలోని బాల్నె సర్వేశం మిల్లు స్థలంలో అనుమతి లేని వెంచర్ ప్రదేశాల వద్ద బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటస్వామి మాట్లాడుతూ మున్సిపల్ నిబంధనల ప్రకారం అనుమతి లేకుండా వెంచర్‌లు చేసి ప్లాట్లను చేయరాదన్నారు. ఇక్కడ ప్లాట్ల క్రయవిక్రయాలు చేయవద్దని అన్నారు.

మహిళలు వ్యక్తిగత సమాచారాన్ని బహిర్గతం చేయవద్దు

షీ టీమ్ అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి



నవతెలంగాణ-వరంగల్

మహిళలు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు బహిర్గతం చేయకుండా జాగ్రత్త వహించాలని వరంగల్ షీ టీమ్ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం ప్రాక్టీసింగ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లష్కర్ బజార్ హనుమకొండలో 150 మంది విద్యార్థులకు సైబర్‌నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని విద్యార్థినీలు ఎవరినుండైన ఇబ్బందులకు గురైనప్పుడు, ఎవరైనా అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించిన వెంటనే ధైర్యంగా షీ టీమ్‌కి సమాచారం అందజేయాలనిన్నారు. ఫిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామన్నారు. విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, కు టుంబ సభ్యులు, ఉపాధ్యాయులతో పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చని ఆయన అన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ మాట్లాడుతూ నేటి కాలంలో అమ్మాయి లు చాలా జాగ్రత్తగా ఉండాలని ప్రయాణాలు చేసేటప్పు డు అపరిచిత వ్యక్తులతో ఎలాంటి విషయాలను, ఫోన్ నంబర్లను, ఫోటోలను, సోషల్ మీడియాలో పరిచయమైన వారితో వ్యక్తిగత విషయాలను షేర్ చేసుకోవద్దని, ప్రేమపేరుతో వాళ్లు చెప్పే మాటలను నమ్మి తల్లిదండ్రులకు తెలుపకుండా తెలియని ప్రదేశాలకు వెళ్లవద్దన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రభాకర్, ఉపాధ్యాయ బృందం, హెడ్‌కానిస్టేబుల్ బిచ్చానాయక్, కానిస్టేబుల్స్‌రాంరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్పంచ్ వేధించాడని ఆశా కార్యకర్త ఆత్మహత్యాయత్నం



నవతెలంగాణ-ఖానాపురం

సర్పంచ్ వేధింపు చర్యలకు పాల్పడ్డాడని ఓ ఆశా కార్యకర్త పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన చోటుచేసుకొంది. బాధితురాలు ఆశ కార్యకర్త కునావత్ నీలా కథనం ప్రకారం ఖానాపురం మండలంలోని బోటిమీది తండాతో పాటు నాజీతండాల్లో ఆశాకార్యకర్తగా పనిచేస్తుంది. నాజీ తండాకు చెందిన సర్పంచ్ బాధవత్ బాలకిషన్, యూత్ అధ్యక్షులు మాలోతు శ్రీనివాస్ అనే ఇద్దరు కొంతకాలంగా ఆశా కార్యకర్త నీలాను వేధింపు చర్యలకు పాల్పడుతూ వచ్చారు. విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదని పలు అవినీతి ఆరోపణలు చేస్తూ గ్రామ సభల్లోనూ, మండల సభలో తీర్మాణం చేసి వైద్యారోగ్యశాఖ అధికారులకుఫిర్యాదు చేశారు. తరుచూ మానసికంగా వేధించడం వల్ల నీలా శని వారం పురుగులమందు త్రాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు నర్సంపేటలోని జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందిస్తున్నారు. నీలా ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉందని వైద్యులు చెప్పారు.

ఆశా కార్యకర్తను వేధించారనే ఆరోపణ అవాస్తవం : బాధవత్ బాలకిషన్, నాజీతండా సర్పంచ్

ఆశా కార్యకర్త నీలాను తాను వేధించడాని ఆరోపణలో ఎలాంటి వాస్తవం లేదు. ఆశా కార్యకర్త సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదు.పైగా గర్భిణీల ప్రసూతికై ప్రభుత్వఆసుపత్రికి తీసుకెళ్లకుండా ప్రయివేటు ఆసుపత్రికి తీసుకెళ్లికమీషన్‌లు తీసుకుం టుందని వీటికి సంబంధించి పూర్తి ఆధారాలు తమ వద్ద ఉన్నాయి. పలుదఫాలుగా హెచ్చరించినప్పటికీ ఆమెలో మార్పురాలేదు. గ్రామసభ, మండల సభలో తీర్మాణాలు చేసి వైద్యాధికారులకు ఫిర్యాదు చేశాం. అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని చెప్పారు. దీనిని కప్పిపుచ్చుకునేందుకు ఆశా కార్యకర్త తాము వేధించారని చెబుతుంది.ఎలాంటి విచారణకైనా తాము సిద్ధంగా ఉన్నాం.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం



నవతెలంగాణ-వర్ధన్నపేట

ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేస్తూ అదుపుతప్పి యువకుడు మృతి చెందిన సంఘటన వర్ధన్నపేట శివారులోని లక్ష్మీ గార్డెన్స్ వద్ద చోటుచేసుకుంది. మతుడి బంధువులు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం గంట్లకుంటకు చెందిన చెరుకు శోభన్ (20) స్వగ్రామం నుండి వరంగల్ నగరానికి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న క్రమంలో ఒక్కసారిగా వాహనం అదుపుతప్పడంతో కిందపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. హైదరాబాదులో ఉంటూ జీవనం సాగిస్తున్న శోభన్ గత నాలుగురోజుల క్రితం సొంత గ్రామం గంట్లకుంట ఉప్పలమ్మ పండగకు తల్లిదండ్రుల ఆహ్వానం మేరకు వచ్చిన శోభన్ పండుగ అనంతరం మరుసటి రోజు వరంగల్ నగరంలో ఉంటున్న తన స్నేహితుని కలిసేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదం జరిగి మృతి చెందినట్లు తండ్రి చెరుకు మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామారావు తెలిపారు. పంచనామ అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వర్ధన్నపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్‌కు సన్మానం



నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ బండప్రకాష్ తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా శనివారం ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు బయ్యస్వామి ఆధ్వర్యంలో ప్రతినిధులు కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏనుమాముల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు తవిటి వీరమల్లు, ఉపాధ్యక్షుడు తవిటి రాజయ్య కార్యదర్శి నీరటి సురేష్ డైరెక్టర్లు సతీష్, ప్రకాష్, కుమార్, రంజిత్, భద్రయ్య, వెంకన్న, రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు డైరీ ఎంతో ఉపయోగం



నవతెలంగాణ-హనుమకొండ

కార్మికులకు సంబంధించిన అనేకసమస్యల పరిష్కారం కోసం యాజమాన్యానికి డైరీఎంతో ఉపయోగపడుతుందని ఎన్పీడీసీఎల్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నంనేనీ గోపాలరావు అభిప్రాయ పడ్డారు. శనివారం ఎంపీడీసీఎల్ కార్మికుల డైరీ ఆవిష్కరణ జరిగింది . ఈ కార్యక్రమానికి హాజరైన సంస్థ చీఫ్ గోపాల్ రావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అసోసియేషన్ బలంగా పనిచేస్తుందని రాబోయే కాలంలో కూడా అసోసియేషన్ సభ్యుల సమస్యల పరిష్కారం కోసం మా వంతు కృషి చేస్తామని యజమాన్యం తరపున హామీఇచ్చారు ఈ డైరీని సంస్థకు సంబంధించిన ఉద్యోగస్తులు తప్పనిసరి పరిస్థితుల్లో ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.ఈ డైరీని డైరెక్టర్ వెంకటేశ్వరావు, మోహన్ రెడ్డి, గణపతి, సీజీఎం ఫైనాన్స్, అండ్ డైరెక్టర్ తిరుపతి రెడ్డి లకు అసోసియేషన్ ప్రతినిధులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ కంపెనీ సెక్రటరీ బి.దానయ్య, ఎన్పీడీసీఎల్ కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే ఉపేందర్, ఎన్పీడీసీఎల్ కంపెనీ ఉపాధ్యక్షులు రౌతు రమేష్ కుమార్, హనుమకొండ జిల్లా కార్యదర్శి వస్కుల కష్ణ ,హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు రాజారపు చలపతి తదితరులు పాల్గొన్నారు.

డ్రైవింగ్‌తో యువతకు ఉపాధి అవకాశాలు

ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి



నవతెలంగాణ-శాయంపేట

కారు డ్రైవింగ్ నేర్చుకోవడం వల్ల యువతకు ఉపాధిఅవకాశాలు లభిస్తాయని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. జీఎంఆర్‌ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమాన్ని మండలంలోని గోవిందాపూర్, జోగంపల్లి గ్రామాల్లో శనివారం ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా ఎందరో జీవితాల్లో వెలుగులు నింపుతూ, పేదలకు ఆపన్న హస్తం అందిస్తూ, యువతకు మార్గ నిర్దేశకుడుగా ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ గండ్ర గౌతంరెడ్డి నిలుస్తున్నాడని కొనియాడారు. ఉచిత డ్రైవింగ్ శిక్షణను యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పరకాల ఏఎంసి మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసిలు మాచర్ల మంగమ్మ రవి, వావిలాల వేణుగోపాల ప్రసాద్, సర్పంచులు బైరి శ్రీనివాస్, ఎదుల ప్రమీల రమేష్, నాయకులు కిష్టయ్య శ్రావణ్, లక్ష్మణ్, సుమన్, శ్రీనివాస్, పైడి తదితరులు నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మత్తు

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలో బాసాని చంద్రమౌళి ఇంటి సమీపంలో మిషన్ భగీరథ పైప్ లైన్ జాయింట్ వద్ద లీకేజీ ఏర్పడింది. దీనిని గుర్తించిన గేటు వాల్ ఆపరేటర్ విషయాన్ని సంబంధిత కాంట్రాక్టరుకు చేరవేయడంతో సిబ్బందితో పనులు చేయించారు. ఇటీవల వేసిన సీసీ రోడ్డు కింద ప్రధాన పైపులైను జాయింట్ వద్ద లీకేజీ గుర్తించి, సీసీ రోడ్డుకు ఆటంకం కలగకుండా కింది భాగంలో జేసీబీతో తవ్వకాలు జరిపించి ఎట్టకేలకు జాయింట్ వద్ద పైపులైను మరమ్మతు చేశారు. పైపులైను మరమ్మత్తు చేయడంతో యధావిధిగా తాగునీటి సరఫరా చేశారు.

ఆశా కార్యకర్తను వేధించిన సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నర్సంపేట

ఆశా కార్యకర్త నీలాను వేధించిన నాజీ తండా సర్పంచ్ బాలకిషన్‌పై చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా నాయకురాలు ఎండీ.ఫరీదా డిమాండ్ చేశారు. శనివారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న ఆశా కార్యకర్త నీలాను ఐద్వా బృందం పరామర్శించారు. ఫరీదా మాట్లాడుతూ ఆశా కార్యకర్త నీలా విధులు నిర్వర్తిస్తుండగా సర్పంచ్ వేధింపులకు పాల్పడడం సరైందికాదన్నారు. వెంటనే అధికారులు విచారణ చేపట్టి సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ఆశా కార్యకర్త నీలాకు ఐద్వా అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఐద్వా పట్టణాధ్యక్షురాలు వజ్జంతి విజయ, కోశాధికారి బిట్ల స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తను పరామర్శించిన బీఆర్‌టీయు నాయకులు

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఆశా కార్యకర్త నీలను బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బోడ రజిత పరామర్శించారు. పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుప్రతిలో చికిత్స తీసుకుంటున్న నీలాను సమస్యను అడిగి తెల్సుకున్నారు. సమస్యలు వ్యక్తిగతంగా ఉంటే యూనియన్ నాయకులను సంప్రదించి పరిష్కరించుకోవాలే తప్పా ఇలా ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం సరైందికాదని సూచించారు. ఈ సందర్భంగా ఆశాలు సంధ్య, రమ, రజిత తదితులు పాల్గొన్నారు.





నిర్మాణ పనులు పూర్తి అయినా చెట్ల కిందనే పాఠాలు

ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల మధు



నవతెలంగాణ-చిన్నగూడూరు

మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా మౌలిక సౌకర్యాలతో కార్పొరేట్ పాఠశాల మాదిరిగా నిర్మాణ పనులు చేపడుతున్నారు. మండలంలోని గుండంరజుపల్లి ప్రాథమికోన్నత పాఠశాల మోడల్ స్కూల్‌గా సెలెక్ట్ అయి నిర్మాణ పనులు పూర్తి చేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో పాఠశాల ప్రారంభించకుండా విద్యార్థులను చెట్ల కింద, ఎండలోనే కూర్చోబెట్టడం బాధాకరమన్నారు. త్వరితగతిన పాఠశాల ప్రారంభించాలన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



నవతెలంగాణ-బచ్చన్నపేట

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో చనిపోయిన మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బండ కింది నరసింహులు కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని బీజేపీ మండల అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో బసిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పరశురాములు, రమేష్ రెడ్డి, రామచంద్రం, జలంధర్, బాలగోని కనకయ్య , అంజయ్య, బాలగోని చిన్న పరశురాములు, బుర్ర నారాయణ, కిష్టయ్య, బుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సేవలాల్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్



నవతెలంగాణ-చిన్నగూడూరు

లంబాడీల ఆరాధ్య దైవం మహారాజ్ సేవాలాల్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రూ.15 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను, మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.16 లక్షలతో నిర్మించిన పనులను ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంతు సేవలల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. మహారాజ్ సంతు సేవాలాల్ మహారాజ్ గిరిజనుల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారన్నారు. ప్రభుత్వం గిరిజన సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. తండాలను పంచాయతీలుగా చేయాలని గత కొన్ని ఏండ్ల నుంచి ఉద్యమాలు జరిగాయని ముఖ్యమంత్రి కేసీఆర్ తండాలను గ్రామపంచాయతీలుగా చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా సబండ కులాల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ పింకేష్ కుమార్, ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాంసింగ్, మండల ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, నాయకులు చెన్నారెడ్డి, చెన్నయ్య, మండల కో-ఆప్షన్ సభ్యులు మోసిన్ బేగ్, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు మల్లయ్య, మరిపెడ మాజీ కోఆప్షన్ సభ్యులు ఆయుబ్ పాషా, ఉపేందర్, యూత్ మండల అధ్యక్షులు మురళి, ఎంపీడీవో శ్యాం సుందర్, ఎమ్మార్వో రామకృష్ణారావు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

వరి పంటలో కాలీబాటల వల్ల ఎంతో మేలు

గౌస్ హైదర్ డీఏవో, ములుగు జిల్లా



నవతెలంగాణ-గోవిందరావుపేట

వరి పంటలలో నాటిన రెండు మూడు రోజుల వ్యవధిలో కాలీ బాటలు తీయడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని ములుగు జిల్లా డీఏవో గౌస్ హైదర్ అన్నారు. శనివారం మండలంలోని ముత్తాపూర్ గ్రామంలో పలు వరి పంట వ్యవసాయ క్షేత్రాలను గౌస్ హైదర్, వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిఏఓ గౌస్ హైదర్ రైతులతో మాట్లాడుతూ పలు సూచనలు సలహాలు చేశారు. పొలంలో ప్రతీ రెండు మీటర్లకు లేదా 20 సెంటీమీటర్లకు కాలీ బాటలు తీయడం వల్ల ఎరువులు పరుగు మందులు పిచికారి తెరలు పోకుండా సులభం అవుతుందన్నారు. సుడిదోమ ఉధృతి నివారణకు ఈకాలి బాటలు ఎంతగానో దోహదపడతాయన్నారు. గాలి సూర్య రష్మి వెలుతురు మొక్కలకు సమృద్ధిగా అందుతుందని తెలిపారు. ఈ సీజన్ వరిలో కండంతొలుచు పురుగు,వరి ఉల్లికోడు ఉధృతి బాగా ఉంది అని దీని నివారణకు కర్బొఫ్యూరాన్ 3జి గుళికలు ఏకరనికి 10కేజీలు లేదా కర్టాప్ హైడ్రో క్లోరైడ్ 50 ఎస్.సి 2జి/ లీటర్, ఫోరేట్ 10 కేజీలు ఏకరాకు వ్యవసాయ అధికారులు సూచించిన మందులు పిచకారి చేయాలని సూచించారు. వరి పంటలో వచ్చే వివిధ రకాల తెగుళ్ల యాజమాన్యం గురించి వివరించారు. మండలంనీ రైతులు ఆయిల్ పాం మొక్కల సాగు ఆసక్తి ఉన్న రైతులు అప్లికేషన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవాయాధికారి జితేందర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు గోపాల్ రెడ్డి, దాదాసింగ్, రైతులు పాల్గొన్నారు.

ముగిసిన మామిడిగూడెం జాతర

గిరిజన దేవతల వన ప్రవేశం



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని మల్లూరు మామిడిగూడెంలో ఐదు రోజులుగా జరిగిన సమ్మక్క-సారక్కల జాతర శనివారం వనదేవతల వనప్రవేశంతో ముగిసినట్లు జాతర నిర్వాహకులు, దేవరబాల పూనెం జనార్ధన్, పూజారులు రేగా లక్ష్మయ్య పూనెంవెంకటేశ్వర్లు, కులపెద్ద నల్లెబోయిన లక్ష్మణ్ రావులు తెలిపారు. సమ్మక్క సారలమ్మల జాతర గ్రామంలో ఐదు రోజులు అట్టహాసంగా గిరిజన సాంప్రదాయబద్ధంగా నిర్వహించినట్లు తెలిపారు.జాతరలో మండలంలోని ఆదివాసీ గిరిజనులతో పినపాక, బయ్యారం, ఏటూరునాగారం, తాడ్వాయి, వాజేడు, వెంకటాపురం మండలాల నుండి పెద్ద ఎత్తున గిరిజనులు, భక్తులు పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నట్లు తెలిపారు. శనివారం వనదేవతల వనప్రవేశంతో జాతర ముగిసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మల్లేష్, సమ్మయ్య, వాసం సాంబశివరావు, ఎట్టి సాయి, కుంజ బాబు, సమ్మయ్య, తోలెం నర్సయ్య, సమ్మయ్య, తాటి చంటి, యాలం రాజశేఖర్, సుధాకర్‌లు పాల్గొన్నారు.

అధ్వాహ్నంగా మధ్యాహ్న భోజనం

పేరెంట్స్ కమిటీ సమావేశంలో నిర్వాహకులపై అధికారులకు ఫిర్యాదు



నవతెలంగాణ-మంగపేట


మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహణ అధ్వాహ్నంగా ఉందని శనివారం జరిగిన పేరెంట్స్ కమిటీ ఆరోపించడంతో మండల విద్యాశాఖ అధికారి లకావత్ రాజేష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పొదెం మేనకలకు ఫిర్యాదు చేశారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు గత రెండు మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు ప్రభుత్వ నిభందనల మేరకు పౌష్టికాహారం అందించడంలేదని, ఈ విషయంలో గతంలో రెండు మూడు సార్లు అధికారులకు ఉన్నతాధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా వారిలో మార్పు రావడంలేదని ఆరోపించారు. కొన్ని రోజులుగు మధ్యాహ్న భోజనం సక్రమంగా వండడంలేదని,అడిగిన విద్యార్థులపై నిర్వాహకులు మండిపడుతున్నారని, తమ పిల్లలు తల్లితండ్రులకు ఫిర్యాదు చేయడంతో శనివారం పేరెంట్స్ కమిటీ సమావేశమై మధ్యాహ్న భోజనం వద్దనపై ఆరాతీయగా తమపిల్లలు చెప్పిన విధంగానే నీల్లచారు, ఉడికీ ఉడకని పురుగుల అన్నం, కుళ్లిన గుడ్లతో కూడిన పధార్థాలు అందించారని వారు ఆరోపించారు. ఈ విషయమై ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులకు ఫిర్యాదు చేశామని, వారిని వెంటనే మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పేరంట్స్ నూతి సదానందం,జవంగుల రవీంద్ర, ఇ.నరేష్, ఎండి. యాకుబ్ పాషా, చిప్ప లక్ష్మీనారాయణ, గుగ్గిల్ల సురేష్, నర్సింహారావు, లక్ష్మీతులసి తదితరులు పాల్గొన్నారు.

జీపీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ మండల అధ్యక్షుడు కుమారస్వామి

నవతెలంగాణ-పెద్దవంగర

గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు కసరబోయిన కుమారస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జీపీ ఉద్యోగు,సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జీపీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు. కనీస వేతన చట్టాన్ని అమలు చేయకుండా జీపీ సిబ్బంది హక్కులను కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. జీపీ సిబ్బందికి రూ. 26,000 వేతనం, కారోబార్లకు బిల్ కలెక్టర్ పదోన్నతులు కల్పించాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీపీ ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా వంటి సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ యాకుపాషా, దేవా మధుకర్, శ్రీకాంత్, సోమన్న, సోమ నర్సయ్య, సత్తమ్మ, ఎల్లమ్మ, కళ్యాణ్ చారి, యాకమ్మ, చామంచ, రజిత, పరుషరామ్, రాజు, లచ్చుమ్మ, హుస్సేన్, సత్తార్, నరసమ్మ యాకమ్మ ఉప్పలయ్య సోమక్క, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలను విస్మరించిన పాలకులు

బీజేపీ అండతోనే అదానీ ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నాడు
జంట కేసముద్రంను అన్నివిధాలా అభివృద్ధి చేయాలి
సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బి. అజయ్ సారథి రెడ్డి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పాలకులు విఫలమైయ్యారని, బీజేపీ అండతోనే అదానీ ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నాడని, ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులేనని, జంట కేసముద్రంను అభివృద్ధి చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బి. అజయ్ సారథి రెడ్డి అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలోని ధర్మన్న భవన్‌లో సీపీఐ మండల కౌన్సిల్ సమావేశం ఎస్కే ఇమామ్ అలీ అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బి. అజయ్ సారథి రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ పాలక పార్టీలు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని, హామీల అమలు కోసం సీపీఐ నిరంతరం పోరాడుతుందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడి ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలమైందని, దేశాన్ని కార్పొరేట్లకు తాకట్టు పెట్టి దివాలా తీయించిందన్నారు. మోడి నమ్మిన బంటు ఆదానికి ప్రభుత్వ రంగసంస్థలను దోచి పెట్టారని, బీజేపీ అండతోనే అదానీ ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నాడని, ఆదాని కుంభకోణంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విపక్ష పార్టీల నాయకులపై సిబిఐ, ఈడిలను ప్రయోగిస్తున్న మోడి ప్రభుత్వం ఆదానిపై ఎందుకు ప్రయోగించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణపై మోడీ ప్రభుత్వానిది సవతీ తల్లి ప్రేమ అని, విభజన హామీలను అమలు చేయకుండా రాష్ట్రానికి ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీరని అన్యాయం చేశారన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి పట్టింపులేదని విమర్శించారు. జిల్లాలో అధికంగా ఉన్న పోడు రైతులకు పట్టాలు ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని, డబల్ బెడ్రూంలు ఎంతమందికి వచ్చాయో ఆ పార్టీ నాయకులకే పూర్తిగా తెల్వదని, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకై చిత్తశుద్ధితో పోరాటం చేస్తుంది సీపీఐ పార్టీ ఒక్కటేనని అన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాటకాలు ఆడుతున్నాయని ఆరోపించారు. వట్టి వాగుకు నీళ్ళు రావడమంటే ప్రతిపక్షాల పోరాట ఫలితమని అన్నారు. కేసముద్రం మండలాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేయాలని, అంతర్గత రోడ్ల నిర్మాణం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలను, 100 పడకల ప్రభుత్వ హస్పిటల్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్రాభివృద్ధి, విభజన హామీల అమలుకై సీపీఐ మార్చి 25వ తేదీ నుండి పాదయాత్ర చేపడుతుందని తెలిపారు. మన జిల్లా బయ్యారం నుండి ప్రారంభం కానున్న ఈ పాదయాత్ర ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందని, ఈ పాదయాత్రకు ప్రజలు సహకరించి విజయవంతం చేయడంతో పాటు పాలకుల కుట్రలను ఎండకట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ కేసముద్రం మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఎన్ఎ స్టాలిన్, సీపీఐ మండల నాయకులు చొప్పరి వెంకటయ్య, వి.లక్ష్మీనర్సయ్య, దాళ్వాయి శ్రీనివాస్, దాసరి లింగస్వామి, పిన్నోజ్ బాలాచారి, దళ్వాయి కిషన్, గుండెల కొమురయ్య, ఎస్. కోటయ్య, మాళోతు మంజ్యానాయక్, భూక్య చక్రు, ఎం.ఉప్పలయ్య, కే.గణేష్, ఎం. అనిల్ కుమార్, సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అరకొరగా మనఊరు-మనబడి

టెండర్లకే పరిమితమైన పనులు - స్థానిక సంస్థల ఆధ్వర్యంలో మొత్తం పాఠశాలలు 508
2022-23 ఆర్థిక సంవత్సరంలో మొదటి విడుతలో ఎంపికైనవి 176
నేటి వరకు పనులు పూర్తైనవి 2 - ప్రారంభానికి నోచుకున్నవి 8

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మొత్తంగా జనగామ జిల్లాలో మన ఊరు-మన బడి పథకం అమలు తీరు ఇది. ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకున్న ప్రస్తుత తరుణంలో 176 పాఠశాలల్లో ఈ పథకం కింద పనులు చేపట్టగా ప్రారంభానికి నోచుకున్నవి 8 మాత్రమే. ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా చేపట్టి అమలు చేస్తున్న పథకం ఇది. స్థానిక సంస్థల ఆధ్వర్యంలో మనుగడ సాగించే ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలను కల్పించి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని చేపట్టిన విషయం అందరికి తెలిసిందే. 2022-23, 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలలను మూడు విడుతలుగా ఎంపిక చేసి మన ఊరు-మన బడి పథకం కింద మౌళిక వసతుల కల్పన, అభివృద్ధి పనులు పూర్తి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. దానిలో భాగంగానే జనగామ జిల్లాలోని 508 పాఠశాలలను 2022-23 సంవత్సరంలో మొదటి విడుతలో 176 పాఠశాలలను అధికారులు ఈ పథకం కింద ఎంపిక చేశారు. 131 పాఠశాలల్లో రూ.30 లక్షల లోపు నిధులతో, 35 పాఠశాలల్లో రూ.30 నుండి రూ.50 లక్షల లోపు, 10 పాఠశాలల్లో రూ.50 లక్షల పైన మంజూరైన నిధులతో మౌళిక సదుపాయాలను కల్పించేందుకు ఉద్దేశించారు. రూ.30 లక్షలకు పైబడిన పనులను టెండర్ల ప్రక్రియ ద్వారా అప్పగించాలన్నది ప్రభుత నిర్ణయం.

మనఊరు-మనబడిలో కల్పించే వసతులు...

పాఠశాలల్లో మైనర్, మేజర్ మరమ్మత్తులు, విద్యుదీకరణ పనులు,తాగునీటి సౌకర్యం, వంట గది నిర్మాణం, విద్యార్థిని విద్యార్థులకు టాయిలెట్స్ నిర్మాణం, పేయింటింగ్స్, అదనపు తరగతి గదుల నిర్మాణం, ప్రహారీ గోడల నిర్మాణం, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఫర్నీచర్, లైబ్రరీలో పుస్తకాల ఏర్పాటు తదితర మౌళిక వసతులను ఈ పథకంలో సమకూర్చాలన్నది ప్రభుత్వ ఉద్దేశం.


రూ.50 లక్షలకు పైబడిన బదులు...

జిల్లాలో రూ.50 లక్షలకు పైబడిన నిధులతో పనులు చేపట్టేందుకు 10పాఠశాలలను ఎంపిక చేశారు. కానీ ఎక్కడా కూడా నేటికి పనులు ప్రారంభిన దాఖలాలు లేవు. టెండర్ల దశకే పరితమయ్యాయి. రూ.1.80 లక్షలతో పనులు చేపట్టేందుకు జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలను తొలగించారు. పట్టణంలోని ధర్మంచ బాలుర పాఠశాలకు రూ.80 లక్షలు, జనగామలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రూ.51 లక్షలు, బచ్చన్నపేట జడ్పీహెచ్ఎస్‌కు రూ. 54 లక్షలు, పల్లగుట్ట ఉన్నత పాఠశాలకు రూ.59 లక్షలు, స్టేషన్‌ఘన్‌పూర్ ఉన్నత పాఠశాలకు రూ.73 లక్షలు, శివునిపల్లి హైస్కూల్‌కు రూ.77 లక్షలు, పాలకుర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. 80 లక్షలు, కోమళ్ళ ఉన్నత పాఠశాలకు రూ.56 లక్షలు, ఉప్పుగల్లు ఉన్నత పాఠశాలకు రూ.57 లక్షలు కేటాయించారు.రూ.50 లక్షలకు పైబడిన అన్ని పాఠశాలలు ఉన్నత పాఠశాలలు కాగా కోమళ్ళలో మాత్రం ప్రాథమిక పాఠశాలను ఎంపిక చేశారు. జాఫర్‌ఘడ్, ఉప్పుగల్లు, శివునిపల్లి పాఠశాలలకు నేటికి కూడా టెండర్ల ప్రక్రియ పూర్తి కాలేదు.

176లో 8 పాఠశాలలు ప్రారంభం...

మొదటి విడుతలో ఎంపికైన 176 పాఠశాలలో 24 స్కూళ్ళలో మాత్రమే ఈ పథకం కింద చేపట్టిన పనులు పూర్తైయినట్లు అధికారులే చెబుతున్నారు. రూ.30 లక్షల లోపు నిధులతో పనులు చేపట్టిన 131 పాఠశాలల్లో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న దశలో నేటికి ప్రారంభానికి నోచుకున్న మాత్రం 8 మాత్రమే. వాస్తవానికి గతంలో ప్రారంభించినవి 3 కాగా శనివారం రోజున 5 పాఠశాలలను ప్రారంభించడం గమనార్హం. రూ.30 నుండి రూ.50 లక్షల నిధులతో చేపట్టే పాఠశాలల్లో కూడా పనులు నేటికి పెద్దగా ప్రారంభించిన దాఖలాలు లేవు.508 పాఠశాలల్లో మొదటి విడుతలో ఎంపికైన 176 స్కూళ్ళల్లో పథకం అమలు ఇలా ఉంటే మరో 2 దశల్లో పథకం అమలు ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

అసెంబ్లీ సమావేశాలతో ఆలస్యం : డిఇఒ రాము



రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండడంతో మన ఊరు-మన బడి పథకంలో అభివృద్ధి చేసిన పాఠశాలల ప్రారంభం ఆలస్యమౌతోందని జిల్లా విద్యా శాఖ అధికారి రాము తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 44 పాఠశాలల్లో పేయింటింగ్ పూర్తైందని, ఒకటి రెండు స్కూళ్ళలో చేపట్టే పనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియ మాత్రమే పెండింగ్‌లో ఉందని చెప్పారు. తమ స్థాయిలో పనులు ముందుకు సాగేందుకు కృషి చేస్తూనే ఉన్నామని పేర్కొన్నారు.


జనగామలో గడపగడపకు కాంగ్రెస్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం జనగామ పట్టణంలోని 10వ వార్డులో ఆ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో గడపగడపకు తిరుగుతూ చేతిలో చేయి వేస్తూ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేపట్టిన పథకాలను వివరించారు. ఇందిరమ్మ ఇళ్ళు, రైతు రుణ మాఫీ, విత్తన సబ్సిడీ, పేదలకు భూ పంపిణీ, మహిళలకు పావలా వడ్డీ, ఆరోగ్య శ్రీ, ఉద్యోగులకు హెల్త్ కార్డులు తదితర కాంగ్రెస్ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు జమాల్ షరీఫ్, నాయకులు తోట సత్యం, జాఫర్ షరీఫ్, నోముల రాజు, పట్టూరి శ్రీనివాస్, మాజిద్, మీడియా ఇంచార్జి పిట్టల సతీస్, బండారు శ్రీనివాస్, వేముల మల్లేశం, మేకల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పునరుద్దరణ కమిటీ చైర్మన్‌గా నూతులకంటి ముకుందం



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రెండవ యాదగిరి గుట్టగా పేరొందిన శ్రీహేమాచల లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పునరుద్దరణ కమిటీ చైరమన్‌గా రెండవ సారి మల్లూరుకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు నూతులకంటి ముకుంధం నియమించబడ్డారు. శనివారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని సర్క్యూట్ గెస్ట్ హౌస్‌లో ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ ముకుందానికి నియామక పత్రాన్ని అందజేశారు. గత ఏడాది మే నెలలో జరిగిన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ముందుగా మొదట పునరుద్దరణ కమిటీ చైర్మన్‌గా ముకుందాన్ని నియమించిన దేవాదాయ ధర్మదాయశాఖ ఈ సంవత్సరం మూడు నెలల ముందుగానే ముకుందాన్ని తిరిగి రెండవ సారి నియమించినట్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ,కొత్తగూడా మండలపార్టీ అధ్యక్షులు వేణు, మండల నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, సోయం ఈశ్వర్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరిలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన ఈదురు సోమనర్సయ్య (55) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రూ. 11 వేల ఆర్థిక సహాయం బాధిత కుటుంబానికి అందజేశారు. పార్టీ నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పాక శ్రీనివాస్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, నాయకులు ఆకుతోట వెంకన్న, యూత్ నాయకుడు ఆవుల మహేష్, మందపూరి హరీష్, దాసరి రాములు, గుంటుక యాదగిరి, పాక యాకయ్య ఆవుల బాలయ్య, రాపోలు సోమేశ్వర్, ఎండీ అబ్దుల్ పాల్గొన్నారు.

కేటీఆర్ పర్యటన విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-తరిగొప్పుల

ఈనెల 27వ తేదీన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం, శంకుస్థాపన కోసం మంత్రి కేటీఆర్ పర్యటించనున్నారు.కేటీఆర్ పర్యటన నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కేటీఆర్ పర్యటనలు విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో నిర్వహించిన టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. మంత్రి కేటీఆర్ పర్యటనకు బారాస పార్టీ జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బారాస మండల అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జిల్లా నాయకులు సుదర్శన్ గౌడ్,ముద్దశాని వెంకట్ రెడ్డి, కిష్టయ్య గౌడ్, రామరాజు, రాజేశ్వర్, యూత్ అధ్యక్షుడు సుధీర్, గ్రామఅధ్యక్షుడు రాజారామ్, పలు గ్రామాల గ్రామ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ హయాంలోనే యాదవుల అభివృద్ధి : సర్పంచ్

నవతెలంగాణ-తరిగొప్పుల

మండలం పశుసంవర్ధక శాఖ డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో శనివారం రోజున మండలం లోని అబ్దుల్ నాగారం గ్రామంలో గొర్రెలకు, మేకలకు ఉచిత నట్టల నివారిణి మందులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ అర్జుల రమ సంపత్ రెడ్డి హాజరై మాట్లాడుతూ సీఎం కేసీఆర్ యాదవుల అభివృద్ధికి కృషి చేస్తున్నారని, ప్రతీ గ్రామంలోనూ, పల్లెల్లోనూ మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్నటువంటి ప్రతీ యాదవ సభ్యునికి ఒక్క యూనిట్ చొప్పున గొర్రెల పంపకం జరిగిందని లబ్ది పొందిన ప్రతి ఒక్క లబ్దిదారుడు జీవాలకు నట్టల మందులు సరైన సమయంలో వేసుకోవాలని, ఈ మందు ప్రభుత్వ పశు వైద్యశాలలో పూర్తి ఉచితంగా లభిస్తుంది అని జీవాల సంరక్షణ చూసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలియజేశారు. అనంతరం డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ మండలంలోని ప్రతీ గ్రామానికి మందులు ఇస్తున్నాము. ఇంకా ఎవరికైనా జీవాలు ఉన్నటువంటి ప్రతీ ఒక్క యజమాని మండల కేంద్రంలోని పశు వైద్యశాలకు వచ్చి నట్టల మందును తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమం ఈనెల 28 వరకు కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తుపాకుల సత్తయ్య యాదవ సంఘం అధ్యక్షుడు మేకల సతీష్, వెటర్నరీ సిబ్బంది కనకమ్మ, సంఘ సభ్యులు కుమార్, శ్రీనివాస్, ప్రశాంత్, చంద్రం, సందీప్, తదితరులు పాల్గొన్నారు.



డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకై దరఖాస్తు చేసుకోండి

తసీల్దార్ నాగేంద్రప్రసాద్, మున్సిపల్ కమిషనర్ కుమార్



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపల్ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మొదటి విడతలో 280 మంజూరి అయినాయని, ఇట్టి ఇండ్ల నిర్మాణాలు చివరి దశలో ఉన్నందున లబ్దిదారులు ఈనెల 27 నుండి మార్చి 5వ తేదీ వరకు మీసేవ ద్వారా దరఖాస్తులు స్వీకరించబడతాయని తాసిల్దార్ నాగేంద్రప్రసాద్, మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్‌లు తెలిపారు. శనివారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆన్లైన్ మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను డోర్ టు డోర్ తిరిగి క్షుణ్ణంగా పరిశీలించి యాప్ ద్వారా విచారణ చేసి తొలి దశలో అర్హులు, అనర్హుల జాబితాను తయారుచేసి ప్రచురిస్తామన్నారు. అనంతరం అభ్యంతరాలను స్వీకరించి తదుపరి విచారణ చేసి తుది అర్హుల జాబితా తయారుచేసి లాటు పద్ధతిలో తుది లబ్దిదారుల జాబితా ఎంపిక చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ లబ్దిదారుల ఎంపికలో ఎటువంటి అవకతవకలులేకుండా,ఎవరి ప్రమేయం లేకుండా లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేస్తామన్నారు. కావున లబ్దిదారులు ఇట్టి విషయాలను గమనించి ఇలాంటి ప్రలోభాలకు గాని, ఎవరు మాయమాటలు చెప్పిన లోను కాకుండా, ఎవరైనా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పిస్తామని చెప్పిన నమ్మకుండా ఎవరి చేతిలో మోసపోవద్దని వారు తెలిపారు. అర్హులైన నిరుపేదలు ఇండ్లు పొందే విధంగా సహకరించాలని వారు కోరారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలకు సాయం అందించిన ములుగు,భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సహృదయాన్ని చాటుకున్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామానికి చెందిన తిరువాయిమూడి రవి, బట్టు రఘులు ఇటీవలే అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న తస్లీమా శనివారం వెళ్ళి బాధిత కుటుంబాల సభ్యులను పరామర్శించి, చిత్ర పటానికి పూలతో నివాళులర్పించారు,వారి మరణం బాధాకరమని, మృతుల పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను తస్లీమా ఓదార్చారు, సర్వర్ చారిటబుల్ ట్రస్టు అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇరు కుటుంబాలకు 50 కేజీల చొప్పున బియ్యం అందించి సహృదయాన్ని చాటుకున్నారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు అండ్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ, బియ్యం అందజేత



నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాటాపూర్ గ్రామానికి చెందిన తాడ్వాయి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తిర్వాయిముడి పురుషోత్తం సోదరుడు తిర్వాయిముడి రవి,పల్నాటి ఎర్రలాలయ్య,దానక బుచ్చయ్య మతుల కుటుంబాలను శనివారం వైయస్సార్ తెలంగాణ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, వైయస్సార్ తెలంగాణ పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. వారికి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కష్ట, సుఖాలలో అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పురుషోత్తం సోద రుడు రవి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ములుగు జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు మేడిశెట్టి నర్సింహయ్య, మండల అధ్యక్షులు బాగే నరసింహులు, నాయకులు అర్రెం క్రిష్ణ, నూరు అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమీటీ ఎన్నిక




నవతెలంగాణ-కేసముద్రం రూరల్

సమ సమాజ స్థాపనకే నవ సమాజ నిర్మాణానికి అహర్నిశలు కృషి చేసి ఎన్ని ఆటంకాలు అవరోధాలు ఎదురైనప్పటికీ భారత రాజ్యాంగ ప్రదాత బడుగుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం స్ఫూర్తితో యువత ముందడుగు వేయాలని అంబేద్కర్ యువజన సంఘం మండల అడహక్ కమిటీ కన్వీనర్ పోలేపాక నాగరాజు అన్నారు.అంబేద్కర్ యువజన సంఘం అడహక్ కమిటీ ఆధ్వర్యంలో ఉప్పరపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నూతన గ్రామ కమీటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ యువజన సంఘం మండల అడహక్ కమిటీ కన్వీనర్ పోలేపాక నాగరాజ్ పాల్గొని యువతను ఉద్దేశించి మాట్లాడుతూ సమసమాజ నిర్మాణం కోసం, నా సమాజ స్థాపన కోసం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఎన్నో దేశాలలో గొప్ప గొప్ప ఉన్నతమైన చదువులు చదివి, భారత స్వతంత్ర తొలి న్యాయశాఖ మంత్రిగా, భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్‌గా, భారత రాజ్యాంగం రాయటంలో ఎన్నో రాత్రులు నిద్ర హారాలు మాని మహోన్నతమైన భారత రాజ్యాంగాన్ని భారతదేశ ప్రజానీకానికి అందించడం జరిగిందని అన్నారు. అనంతరం ఉప్పరపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నూతన గ్రామ కమీటిని ఎన్నుకున్నారు.

ఉప్పరపల్లి గ్రామ కమిటీ

గౌరవ సలహాదారులుగా అన్నేపాక వెంకన్న, మంద సాయిబాబా, పందుల పెద్ద అనిల్, మంద నాగేంద్ర బాబు,అధ్యక్షులుగా పందుల అనిల్, ఉపాధ్యక్షులుగా పందుల వీరన్న, మండల సురేందర్, ప్రధాన కార్యదర్శిగా మంద ప్రవీణ్, కార్యదర్శిగా మంద అఖిల్, కోశాధికారిగా అన్నేపాక అఖిల్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు అన్నేపాక వెంకన్న, పందుల పెద్ద అనిల్, మంద నాగేంద్ర బాబు, అంబేద్కర్ యువజన సంఘం మండల అడహక్ కమిటీ సభ్యులు మంద సాయిబాబా, సోమారపు మదర్, మిట్టగడుపుల యాకన్న, గద్దల యాకస్వామి, చింతకుంట్ల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

యల్ఓసీ చేక్ అందజేసిన నాగపురికిరణ్ కుమార్



నవతెలంగాణ-తరిగొప్పుల

తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన నిరుపేద ఖాతా గాలయ్యకు కడుపులో పెద్ద కణితితో బాదపడుతుండగా, సర్జరీకి పెద్ద మొత్తంలో డబ్బులు అవసరం కాగా,కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో, అట్టి విషయాన్ని బీఆర్ఎస్ నాయకులు కిరణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన నాగపురి కిరణ్ కుమార్ 1,50,000 ఎల్ఓసిని మంజూరు చేయించి, అట్టి ఎల్ఓసి పత్రాన్ని ఆసుపత్రిలో బాధిత కుటుంబానికి శనివారం అందజేశారు. ఈసందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపుతున్న సీఎం కేసీఆర్, ఎల్ఓసిని మంజూరు చేయించిన నాగపురికిరణ్ కుమార్‌కు రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుధీర్, ప్రపుల్ల, ఉదయ్‌కుమార్, రాజు, అరవింద్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-జనగామ డెస్క్

మండలం నేలపోగుల గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో గుగ్గిళ్ళ అబ్బ సాయిలు మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ శనివారం ఆర్థిక సహాయంగా 100 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో నేలపోగుల ఎంపిటిసి గుగ్గిళ్ల నర్సయ్య, ఉపసర్పంచ్ ఆవుల ఎల్లమ్మ, జిల్లా ఓబీసీ సెల్‌సభ్యులు జోగు రాజు, వార్డు సభ్యులు గుగ్గిల యాకలక్ష్మి,అబ్బ సాయిలు, సీనియర్ నాయకులు ఆకుల సత్తయ్య, గుగ్గిళ్ళ రామచంద్ర, గుగ్గిళ్ళ సామిల్, గుగ్గిళ్ళ ఆపాసాలు, బోడ దావీద్, వడ్లకొండ సత్తయ్య, గ్రామపెద్దలు గైని బిక్షం గౌడ్, గోల్లూరి కొమురయ్య, ఎంకన్న, యాదగిరి, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హోరా హోరీగా కబడ్డీ పోటీలు



నవతెలంగాణ-నర్మెట్ట

మచ్చుపహాడ్ గ్రామంలో స్పోర్ట్స్ యూత్ ఆధ్వర్యంలో నర్మెట్ట తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి తండ్రి పెద్ది సంజీవ రెడ్డి జ్ఞాపకార్థం ఉమ్మడి వరంగల్ జిల్లా సిద్దిపేట జిల్లాల 24,25,26లో జరిగే కబడ్డీ టోర్నమెంట్ ను మచ్చుపహాడ్‌లో శనివారం క్రీడా ప్రాంగణంలో కబడ్డీ జట్లు హెూరా హెూరీగా తలపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర సభ్యులు నల్గొండ శ్రీనివాస్ పాల్గొని క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేశారు. ఆదివారం ఫైనల్ కావడంతో రాత్రి కూడా క్రీడలు జరుగుతాయని స్పోర్ట్స్ యూత్ అధ్యక్షులు లింగాల పర్శరాములు తెలిపారు. ఈ క్రీడలను తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి తండ్రి పెద్ది సంజీవ రెడ్డి వీక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివరాజు, వైస్ ఎంపీపీ అగిరెడ్డి, కమిటీ సభ్యులు, సీనియర్ క్రీడాకారులు, యువజన సంఘాలు క్రీడాకారులు పాల్గొన్నారు.







ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ఆర్టీసీ సంస్థ అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ 1, డిపో మేనేజర్ శ్రీనివాసరావు అన్నారు. ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని నమిలిగొండ గ్రామంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురక్షితమైన ప్రయాణం కోసం ఆర్టీసీ దోహదపడుతుందని ప్రయాణికుల సంక్షేమార్థం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాశాల విద్యార్థులకు, దివ్యాంగులకు, రాయితీ బస్సుపాస్ సౌకర్యం కల్పిస్తుందన్నారు. ఆర్టీసి బలోపేతానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ డేగల ఉప్పల స్వామి, ఎంపీటీసీ రజాక్ యాదవ్, ఉప సర్పంచ్ రామచంద్రు, పంచాయతీ కార్యదర్శి జేసుమణి, ఆర్టీసీ కంట్రోలర్ మార్త రఘువీర్ పాల్గొన్నారు.

ఆధార్‌కార్డు లింక్ విరమించుకోవాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-జనగామ


దేశంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి చెందిన పీఎం పోషన్ పోర్టల్‌లో తప్పకుండా ఆధార్ కార్డు అప్లోడ్ చేయాలని జారీ చేసిన ఆదేశాలు వెంటనే విరమించుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక కలెక్టరేట్లో ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలక్టర్ శివలింగయ్యకి మెమొరాండం అందజేసినారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దడిగే సందీప్, ధర్మభిక్షం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలలో చదువుకునే స్తోమత లేక ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందకుండా పోతుందన్నారు. మధ్యాహ్న భోజనం పెట్టడంతో విద్యార్థుల సంఖ్య ప్రభుత్వ పాఠశాలలో పెరిగిందన్నారు. ఇప్పటికే బయోమెట్రిక్ వీధి ముద్రలు పడక ప్రజల అవస్థ పడుతున్నారన్నారు. ఈ బయోమెట్రిక్ విధానం వల్ల విద్యార్థులకు తీరని లోటని వెంటనే విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

మంత్రి కేటీఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-జనగామ డెస్క్

వెలేరు మండలంలో లిఫ్ట్ ఇరిగేషన్, ఆర్ అండ్ బీ శాఖ అభివృద్ధి పనులకు శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసే రైతు కృతజ్ఞత సభ కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ శాఖ మంత్రి వర్యులు తారక రామారావు పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిమండల పార్టీ ఇంచార్జీ రాష్ట్ర రహదారుల చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌తో పాటుగా బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డిలు అన్నారు. శనివారం మండలం పలు గ్రామాల్లో పర్యటించారు. జనసమీకరణ సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిట్ల జయ శ్రీ, మండల పార్టీ అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్, నియోజక వర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు దూసరి గణపతి, దిశా కమిటీ సభ్యులు ఉద్దుల భాగ్య, సీనియర్ నాయకులు దుంబాల భాస్కర్ రెడ్డి, చిట్ల భూపాల్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ చౌదరపల్లి విజయ్ భాస్కర్, గుర్రం బాలరాజు, కాతం కుమార్, మార్పు శ్రీనివాస్ రెడ్డి, బోయిణీ రాజు, సోమ నర్సయ్యవేముల కృష్ణారెడ్డి,భుషిగంపల ఆంజనేయులు, గోపాలదాసు ఉపేందర్, మబ్బు కరుణాకర్, గట్టగల్ల శ్రీహరి, కొత్తకొండ గంగాధర్, గాదెపాక విష్ణు, సేవెళ్ళి మధు, బాల మల్లేష్, ఆశిష్ బబ్లూ అయ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎల్లో డే వేడుకలు



నవతెలంగాణ-జనగామ డెస్క్

మండలంలోని వనపర్తిలోని పివిఆర్ పాఠశాలలో శనివారం ఎల్లో డే కార్యక్రమాలు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ లయన్ పప్పు వెంకట్ రెడ్డి ప్రత్యేక అతిథిగా పాఠశాల చైర్మెన్ శ్రీలత రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లో డే సందర్భంగా విద్యార్థులు పసుపు రంగు ఆవశ్యకతను తెలుసుకొని పసుపు రంగు మన జీవితానికి ఏ విధంగా సహకరిస్తుందో విద్యార్థులు తమ చక్కటి ప్రదర్శన ద్వారా, పసుపు వస్తువుల ద్వారా, పసుపు పండ్ల ద్వారా, పసుపుకు సంబంధించిన రకరకాల అంశాలను చాలా సృజనాత్మకంగా ప్రదర్శించడం అభినందనీయమని తెలిపారు.ఈసందర్భంగా పాఠశాల ఏర్పాటు చేసినటువంటి నూతన సెమినార్ హాల్‌ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రుల నుండి విశేష స్పందన లభించడం, తల్లిదండ్రులు పాఠశాల కార్యక్రమం పట్ల సంతృప్తి వ్యక్తం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల కార్యక్రమాల పట్ల, ఉపాధ్యాయ బృందం పట్ల పాఠశాలలో జరుగుతున్నటువంటి బోధనపట్ల,పాఠశాల నిర్వహిస్తున్నటువంటి క్రీడలు, లలిత కళలు, ఆర్ట్, క్రాఫ్ట్ వంటి తదితర అంశాలలో శిక్షణ ఇచ్చి పిల్లలను ప్రోత్సహిస్తున్నందుకు పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, తల్లి దండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-జనగామ డెస్క్

మండలంలోని నేలపోగుల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందినటువంటి రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అనారోగ్యంతో మృతి చెందిన గొడిశాల రవి కుటుంబానికి, పదివేల రూపాయలు, గ్రామంలో గత మూడు రోజుల క్రితం మృతి చెందినటువంటి గుగ్గిళ్ళ అబ్బ సాయిలు కుటుంబానికి సర్పంచ్ దూసరి గణపతి 5000 ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజకవర్గ అధికార ప్రతినిధి గుగ్గిళ్ళ హరి కృష్ణ, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కడకంచి యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ మంతెన ప్రభాకర్, గౌడ కుల సంఘం అధ్యక్షులు పరిధుల ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఆకుల కృష్ణ, బాలగాని అనిల్, సింగపూర్ అనిల్, గ్రామ సీనియర్ నాయకులు కందగట్ల సుదర్శన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ రాష్ట్ర స్థాయి సమావేశాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-లింగాలఘనపురం

ఈనెల 27, 28 తేదీలలో జనగామ పట్టణంలో జరగనున్న కెవిపిఎస్ రాష్ట్ర స్థాయి సమావేశాలను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు టి దేవదానం కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఏపీఎస్ రాష్ట్రస్థాయి సమావేశాల సందర్భంగా మనువాదము రాజ్యాంగం అనే అంశంపై సెమినార్ జరుగుతుందన్నారు. ప్రధానవక్తగా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసిం, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ, ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు హాజరవుతున్నారని ఈ సమావేశాలకు జిల్లాలోని అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

కెవిపిఎస్ మండల అధ్యక్షులు కాకర్ల బాబు

పాలకుర్తి : ఈనెల 27న జనగామలో మనువాదం రాజ్యాంగం పై జరిగే సెమినార్‌ను జయప్రదం చేయాలని కెవిపిఎస్ మండల అధ్యక్షులు కాకర్ల బాబు ప్రజలను కోరారు. శనివారం మండలంలోని మంచుప్పులలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో సెమినార్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రాలతో పాటు మన రాష్ట్రంలో కూడా మతోన్మాద దాడులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకర్ల రమేష్, గోగుల లక్ష్మి, కాకర్ల బాబు, దండంపెల్లి సోమన్న, కాకర్ల పద్మ, ఎం యాకలక్ష్మి, యాదమ్మ స్వరూప, సోనర్సయ్య, లక్ష్మి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగం పై అవగాహన సదస్సు

నర్సాపూర్(పిఏ)గ్రామాన్ని దత్తత తీసుకున్న డిఈ నాగేశ్వరరావు

నవతెలంగాణ-తాడ్వాయి

విద్యుత్‌ను విచ్చలవిడిగా కాకుండా సక్రమమైన మార్గంలో రైతులకు ఉపయోగపడే విధంగా విద్యుత్తును వాడుకోవాలని ములుగు ఎన్పీడీసీఎల్ డిఈ ఈ పులుసం నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోని నర్సాపూర్(పిఏ) గ్రామంలో విద్యుత్ వినియోగంపై స్థానిక సర్పంచ్ మంకిడి నరసింహ స్వామి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ట్రాన్స్ఫార్మర్లను, విద్యుత్ లైన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్పీడీసీఎల్ ములుగు డిఈ పులుసం నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యుత్తును వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యుత్ వినియోగదారులు ప్రతి నెల, రెగ్యులర్‌గా ఆన్లైన్ ద్వారా పేమెంట్ చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. రైతులు ఆటో మెటిక్ స్టార్టర్లను తొలగించి, వ్యవసాయ పంపుసెట్లకు కెపాసిటర్లు బిగించుకోవాలన్నారు. డిఈ వెంట ఏఈ టెక్నికల్ కృష్ణారావు, సబ్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్, ఎలక్ట్రిసిటీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఇనుగుర్తి అభివృద్ధిని వేగవంతం చేస్తాం : కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం మండలం నుండి ప్రత్యేక మండలంగా ఏర్పడిన ఇనుగుర్తి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. శనివారం ఐడీఓసి భవనంలోని కలెక్టర్ ఛాంబర్ లో పార్లమెంటు సభ్యులు(రాజ్యసభ) వద్దిరాజు రవిచంద్ర జిల్లా కలెక్టర్ శశాంకతో సమావేశమయ్యారు.ముందుగా కలెక్టర్ శశాంక మర్యాదపూర్వకంగా పూల మొక్కను పార్లమెంటు సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు అందిస్తూ స్వాగతం పలికారు.అనంతరం నూతనంగా ఏర్పడిన ఇనుగుర్తి మండల అభివద్దిపై కలెక్టర్‌తో పాటు జిల్లా అధికారులతో సమావేశమై పార్లమెంట్ సభ్యులు రవిచంద్ర సమగ్రంగా సమీక్షించారు. ముందుగా పార్లమెంట్ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఇనుగుర్తి మండల పరిస్థితులను విపులంగా వివరిస్తూ 35 సంవత్సరాల చరిత్ర ఉన్న ఇనుగుర్తి మండల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. 14 గ్రామపంచాయతీలతో ఐదు రెవెన్యూ గ్రామాల గల ఇనుగుర్తి మండలాన్ని సమూలంగా అభివృద్ధి పరచాల్సిన అవసరం ఉందన్నారు. మండల అభివృద్ధి కార్యాలయానికి పోలీస్‌స్టేషన్‌కు స్థలాన్ని కేటాయిస్తామని భవన నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించాల్సిందిగా కలెక్టర్‌ను కోరారు.ఇనుగుర్తి మండలాన్ని మోడల్‌గా తీర్చిదిద్దేందుకు పాఠశాల అభివృద్ధి పనులపై దృష్టి పెట్టానని, అదేవిధంగా ఆ గ్రామంలో పురాతనమైన శివాలయాన్ని సొంత నిధులతో పునర్నిర్మిస్తానన్నారు. ఇనుగుర్తి మండలం పూర్తిగా వెనుకబడిన ప్రాంతంగా ఉందని విద్యా వైద్య సౌకర్యాలు కొరత ఉన్నాయని, 2391 మంది విద్యార్థినీ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, అందుకనే పాఠశాలను మోడల్ స్కూల్‌గా నిర్మాణం చేపట్టనున్నామని, కళాశాలకు అప్‌గ్రేడ్ ప్రతిపాదనలతో పాటు మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మించ తలపెట్టామని, అధికారులు సహకరించి ఈ రెండింటికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇనుగుర్తి పాఠశాలలో 8, 9 తరగతులు చదివే విద్యార్థినులకు సైకిల్స్ అందచేయగలిగితే సకాలంలో పాఠశాలకు చేరుకునే అవకాశం ఉందన్నారు.అలాగే పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అల్పాహారంకై సహకారం అందజేయాలన్నారు. ఇనుగుర్తి పాఠశాలను మోడల్ పాఠశాలగా తీర్చిదిద్దేందుకు లే అవుట్‌ను త్వరలోనే అందిస్తామన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద పాఠశాలల అభివృద్ధి పనులు చేపడతామన్నారు. మైనార్టీ సంక్షేమం ద్వారా శాఖ నిధులతో గురుకులం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంకు ప్రహరీ నిర్మాణంకు చర్యలు తీసుకుంటామని సబ్ సెంటర్‌ను ఇనుగుర్తి హాబిటేషన్లో ఏర్పాటు చేస్తామన్నారు. 108 వాహనం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. పీహెచ్సీలలో మహిళా డాక్టర్ల నియామకానికి చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మిడిల్ పోల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేస్తామన్నారు.అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. రహదారులు డ్రైన్స్ నిర్మాణాలు త్వరలో చేపడతామన్నారు. సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో డ్రైనేజీ పైప్‌లైన్‌కు సత్వరమే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ డేవిడ్ డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, డిపిఓ దన్ సింగ్, మహిళా సంక్షేమ అధికారిని నర్మదా, పంచాయతీ రాజ్, అధికారి సురేష్, వైద్యాధికారి హరీష్ రాజు, సిపిఓ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



ఇనుగుర్తిని ఆదర్శంగా తీర్చిదిద్దుతా : ఎంపీ రవిచంద్ర

తాను పుట్టిన ఊరు ఇనుగుర్తిని మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులందరి సహకారంతో విశేష కృషి చేశానని, దీనిని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నానని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ఇందులో భాగంగా మహబూబాబాద్‌లో కలెక్టర్ శశాంకతో ఎంపీ రవిచంద్ర శనివారం రెండు గంటల పాటు సుదీర్ఘంగా చర్చించారు.ప్రతిపాదనలను నిశితంగా పరిశీలించిన కలెక్టర్ శశాంక ఎంపీ రవిచంద్రతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి తనకు నివేదిక సమర్పించాల్సిందిగా అదనపు కలెక్టర్ డేవిడ్‌ను ఆదేశించారు.దీంతో వెంటనే డేవిడ్ ఎంపీతో కలిసి ఇనుగుర్తి చేరుకుని ఎస్సీ బాలికల జూనియర్ కళాశాల, జెడ్పీ హైస్కూల్, ప్రభుత్వ కార్యాలయాల కాంప్లెక్స్ నిర్మాణానికి భూమిని పరిశీలించారు. బాలికల జూనియర్ కళాశాలలో మరుగుదొడ్లు, మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపర్చేందుకు, పరిశుద్ధమైన తాగునీరందించేందుకు తగు చర్యలు చేపడతానని ఎంపీ రవిచంద్ర హామీనిచ్చారు. ఇందుకు 50వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. కాలేజీ సందర్శనకు వచ్చిన ఎంపీ రవిచంద్రకు బాలికలు ఘన స్వాగతం పలికారు. వారితో కలిసి ఆయన డేవిడ్ భోజనం చేశారు. మనఊరు-మనబడిలో భాగంగా తన తల్లిదండ్రులు నారాయణ, వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం కోటి రూపాయలు అందజేయనున్న హైస్కూలునుఎంపీ వద్దిరాజు సందర్శించారు. ప్రభుత్వ కార్యాలయాల కాంప్లెక్స్ నిర్మాణానికి కావలసిన భూమిని ఎంపీ రవి చంద్ర,అదనపు కలెక్టర్ డేవిడ్, తహశీల్దార్ దిలావర్,గ్రామ సర్పంచ్ రాంమూర్తి, సింగిల్ విండో చైర్మన్ ధీకొండ వెంకన్న, వద్దిరాజు కిషన్ పరిశీలించారు.

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దుచేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

దేశంలో బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటియూ మండల నాయకులు గుర్రం లాజర్ డిమాండ్ చేశారు. కమిటీ పిలుపుమేరకు ఈ నెల 28న జరగబోయే గ్రామ పంచాయితీ సిబ్బంది పాదయాత్ర ముగింపు సభకు వెళ్లనున్న క్రమంలో ఎంపీడీఓ కార్యాలయంలో సమాచార పత్రాన్ని శనివారం అందజేశారు. అనంతరం సంఘం నాయకులు, పారిశుధ్య కార్మికులతో కలిసి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ ప్రజా సమస్యలను గాలికివదిలేసి గారడి అటగాడిలా అవతారమెత్తిందన్నారు.ప్రజలకు చేసిన ఏటా రెండు కోట్ల ఉద్యోగాల వాగ్దానం మాట అటుంచితే, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేయడం మొదలు పెట్టారని ఎద్దేవాచేశారు. ప్రజలను ఓటు బ్యాంక్‌గానే చూస్తూ, దోపిడీకి గురి చేస్తూ, మతాన్ని ముందుకు తెచ్చి జనాలను మభ్య పెడుతున్నారని మండిపడ్డారు. దేశంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ప్రయివేటీకరణను బలోపేతం చేయడం, కార్మికులను యాజమాన్యాల చెప్పుచేతుల్లో ఉంచడానికి నాలుగు లేబర్ కోడ్‌లని తీసుకొచ్చి కార్మికులకు ద్రోహం చేస్తున్నారని దుయ్యబట్టారు. గ్రామ పంచాయితీ సిబ్బందికి కార్మిక చట్టాలు వర్తింప జేయకుండా కుట్ర పన్నుతున్నారని, తద్వారా ఈఎస్ఐ, పీఎఫ్, ఇతర కార్మిక చట్టాలకు నోచుకోని దుస్థితికి



నెట్టివేయబడ్డామని ఆవేదన వ్యక్తంచేశారు. 4లేబర్ కోడ్‌ల రద్దు, కనీస వేతనం 26వేలు, పర్మినెంట్ వేతనాలు పెంపు, మల్టీ పర్పస్ విధానం రద్దు, ప్రత్యేక స్టేటస్ కోసం సీఐటీయూ చేపట్టిన పాదయాత్ర విజయవంతంగా సాగిందని, ముగింపు సభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోసు రాజు, శ్యాం ప్రకాష్, కె.రాజు, శ్రీనివాస్, పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి ఉత్సవాలకు తరలిరావాలి

నవతెలంగాణ-పెద్దవంగర

గిరిజన ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాలకు గిరిజనులు భారీగా ఎత్తున తరలిరావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని రామచంద్రు తండా, బీసీ తండాల్లో పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు భారీ ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పసులేటి వెంకట్రామయ్య, సర్పంచ్లు జాటోత్ చిలుకమ్మ హేమని, ధరావత్ పద్మదేవేందర్, మండల ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు ఎదునూరి శ్రీనివాస్, మండల పార్టీ అధికార ప్రతినిధి బానోత్ సోమన్న, జాటోత్ దస్రు నాయక్, అంగోత్ రవి, జాటోత్ వెంకన్న, ఉపసర్పంచ్లు జాటోత్ అమలచక్రు, ధరవత్ హరిసింగ్ పాల్గొన్నారు.

గూడూరులో సంతు సేవాలాల్ ఉత్సవాలు

గూడూరు : మండల కేంద్రంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 284 వ జయంతి ఉత్సవాలు సేవాలాల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులగా స్థానిక తహసీల్దార్ అశోక్ కుమార్, సర్పంచ్ నునావత్ రమేష్ నాయక్, పాల్గొని సేవాలాల్ మహారాజ్ బంజార జాతి సమాజం కోసం చేసిన సేవలు అమోఘం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు ధర్మ నాయక్, ప్రధాన కార్యదర్శులు భూక్య సురేష్ నాయక్, బాలు నాయక్, భరత్ నాయక్, కటార్ సింగ్, వాల్యనంద కన్నె గురుస్వామి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, గోపినాథ్, కొమ్మాలు,పంచాయతీ కార్యదర్శి భీమానాయక్ తదితరులు పాల్గొన్నారు.



సేవాలాల్ గుడి ప్రారంభాన్ని జయప్రదం చేయాలి

తొర్రూర్ రూరల్ : పాలకుర్తిలో సేవాలాల్ మేరమ్మ యాడి గుడి నిర్మాణానికి సహకారం చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుచే ఆదివారం ప్రారంభం కానున్న సేవాలాల్ గుడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని స్థానిక సోమరం కుంట తండా సర్పంచ్ బానోత్ యాకమ్మ కిషన్ నాయక్ తండాలో ఇంటింటికి తిరిగి నెయ్యి నూనె సేకరించి గ్రామ ప్రజలందరినీ ఇంటింటికి తిరిగి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుర్తి గుడి ప్రారంభానికి తండాలో గిరిజన వేషధారణతో గిరిజన గుడి ప్రారంభానికి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి ఉప సర్పంచ్ నలుగురి రామలింగం తనవంతు సహాయాన్ని సర్పంచ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరునాగరి విద్యాసాగర్ రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హాజరుకానున్న మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి

పాలకుర్తి : సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వారోత్స వాల్లో భాగంగా నేడు పాలకుర్తిలో జరిగే నియోజక వర్గస్థాయి సేవాలాల్ జయంతి ఉత్సవాలతో పాటు ఆలయ నిర్మాణానికి చేపట్టి శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ నిర్మాణ కమిటీ డాక్టర్ భూక్య రవి రాథోడ్



తెలిపారు. శనివారం ఆలయ నిర్మాణ ప్రదేశంలో ఆలయ నిర్మాణ కమిటీ గౌరవ సలహాదారులు, స్టేషన్ ఘనపూర్ తహసిల్దార్ లావుడియా ఫుల్ సింగ్ నాయక్, ఆలయ నిర్మాణ కమిటీ ఉద్యోగుల సంఘం నాయకులు ధరావత్ కిషన్ నాయక్‌తో కలిసి మాట్లాడుతూ దేశంలో 13 కోట్ల మంది గిరిజనులు ఉన్నారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో అధికంగా గిరిజనులు ఉండటంతో నియోజకవర్గస్థాయిలో సేవాలాల్ ఆలయ నిర్మాణానికి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్థలాన్ని కేటాయించడంతోపాటు ఆలయ నిర్మాణం కోసం రెండు కోట్లు మంజూరు చేశారని తెలిపారు. నేడు ఆదివారం పాలకుర్తిలో జరిగే సేవలాల్ ఆలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంతో పాటు జయంతి కార్య క్రమానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మంత్రి సత్యవతి రాథోడ్, గిరిజన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరవుతున్నారని తెలిపారు. సేవాలాల్ జయంతి విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలోని గిరిజన ఎంపీపీలు, జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపీ టీసీలు,తండా పెద్దలుపాల్గొని విజయవంతం చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు లావుడియా మల్లు నాయక్, జరుపుల బాలు నాయక్, లావుడియా దేవేందర్ నాయక్, ధారావత్ యాకూబ్ నాయక్, ధరావత్ జై సింగ్ నాయక్, ధరావత్ రామ్ సింగ్ నాయక్, నవీన్ నాయక్, రవి నాయక్, సేవాలాల్ సురేష్ మహారాజ్, లకావత్ నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

హరితహారం లక్ష్యాలు సాధించేందుకు ప్రణాళిక అవసరం

నవతెలంగాణ-మహబూబాబాద్

హరితహారం లక్ష్యాలు సాధించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో 9వ విడత హరితహార లక్ష్యాల సాధింపుకు సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తొమ్మిదవ విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా ముందస్తుగా పక్క ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత సంవత్సరం 49 లక్షలతో లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలియజేస్తూ అందుకు తగినట్లుగా జిల్లాలోని 461 గ్రామ పంచాయతీలలో ఉన్న నర్సరీలలో మొక్కల పెంపకం జరగాలన్నారు.ఇళ్లల్లో పంపిణీ చేసే పండ్ల మొక్కలు వాటి రకాలు అదేవిధంగా అవెన్యూ ప్లాంటేషన్‌లో ఎత్తుగా పెరిగే మొక్కల రకాలు గ్రామపంచాయతీ స్థాయిలోని ప్రభుత్వ భవనాల్లో నీడనిచ్చే అందమైన పూల మొక్కలు, నీటి వసతి లేని ప్రాంతాలలో ఎదిగే రావి, మర్రి, చింత వంటి మొక్కల రకాలు పెంచేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. గతంలో నాటిన మొక్కలను పరిరక్షించుకునేందుకు ట్యాంకర్లతో నీళ్ల పోయించే విధానాన్ని అధికారులు పర్యవేక్షించాలన్నారు. అలాగే వాచర్స్‌కు సంబంధించి పేమెంట్ జారీలో జాప్యం లేకుండా సరిచూసుకోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు హరితహారం లక్ష్యాలను సాధించేందుకు సమావేశాలు ఏర్పాటు చేసి అందుకు తగినట్లుగా శిక్షణ ఇవ్వాలన్నారు. అటవీ శాఖ అధికారి రవికిరణ్ మాట్లాడుతూ జూలై ఆగస్టు మాసాలలో నాటే మొక్కల్లో 50 శాతం తేడా ఉంటుందన్నారు సకాలంలో మొక్కలు నాటితే మొక్క ఎదుగుదల ఉంటుందని అందుకు తగిన వాతావరణం కూడా అనుకూలంగా ఉంటుందన్నారు.అటవీ శాఖ కూడా 10 నుంచి 11 లక్షల వరకు మొక్కలు పెంపకం చేపడుతున్నదని అందులో సుబాబుల్ యూకలిప్టస్ మొక్కలు ఉంటాయన్నారు.మండల స్థాయిలో ఏర్పాటు చేసే శిక్షణా కార్యక్రమాలలో అటవీ శాఖ సిబ్బంది కూడా పాల్గొని మొక్కల పెంపకంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ పింకేష్ కుమార్, జడ్పీ సీఈఓ రమాదేవి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కుటుంబ పాలన కోసమేనా.. రాష్ట్ర మొచ్చింది..?

బీజేపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

కెసిఆర్ ఓ మూర్ఖుడని, తన కుటుంబ పాలన కోసమేనా తెలంగాణ రాష్ట్రం వచ్చిందా అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలో బిజెపి రాష్ట్ర నాయకులు మాదాసి వెంకటేష్ ఆధ్వర్యంలో శక్తి కేంద్ర ఇన్చార్జి తాళ్లపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన "ప్రజల కోసం బిజెపి భరోసా" కార్నర్ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా బండి సంజయ్ హాజరై మాట్లాడారు. కేసీఆర్ మూర్ఖత్వపు పాలనతో, రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కేంద్రం ఇచ్చే పైసలను దారి మళ్లించి, పైసలు లేవని మాట్లాడుతున్నాడని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి తాను మాత్రం జల్సా చేస్తున్నాడని ఆరోపించారు. భూ దందాలు నాటు సారా దందా, దొంగ దందాలకు వందల కోట్లు వస్తాయని, పేదలకు న్యాయం చేసేందుకు పైసలు ఎందుకు రావని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజలకు రక్షణ కరువైందని నగరంలో కుక్కల దాడిలో చిన్న పిల్లవాడు చనిపోయిన, వరంగల్ మెడికల్ కాలేజీలో గిరిజన బిడ్డ ఆత్మహత్యకు పాల్పడిన ఎందుకు పట్టించుకోవడంలేదని అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని ఇక్కడి అధికార పార్టీ నాయకులు ఒకరు నోట్లో వేలు పెట్టుకుంటే, దానిపై మరొకరు ప్రచారం చేయడమే తప్ప ప్రజా సమస్యల పట్టింపులో విఫలమయ్యారని అన్నారు. డిగ్రీ కళాశాల, ఫైర్ స్టేషన్, వంద పడకల ఆసుపత్రి ఏమైందని, టెక్స్టైల్ పార్క్, లెదర్ పార్క్ ఊసే లేదని రానున్నది ఎన్నికలు గనుక మరోసారి వాటిని ప్రారంభించినట్లుగా చేసి ప్రజల్ని మోసం చేయచూస్తున్నారని అన్నారు. అందరికీ అవకాశం ఇచ్చారు. ఈసారి తమకు అవకాశం ఇచ్చి అభివృద్ధిని చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుండె విజయరామారావు, కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సుభాష్, జిల్లా అధ్యక్షులు దశమంత రెడ్డి, కన్వీనర్ అంజిరెడ్డి, కో కన్వీనర్ యుగెందర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పూంద్రు నవీన్ రెడ్డి, సంపత్, శరత్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సమస్యల పరిష్కారమే సీపీఐ ధ్యేయం

నవతెలంగాణ-వాజేడు

పేద ప్రజల సమస్యల పరిష్కారమే సిపిఐ ధ్యేయం అని, ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల గురించి పోరాడుతుందని వాజేడు మండలంలోని ధర్మారం గ్రామంలో ఆచంటి ప్రసాద్ గృహంలో ఏర్పాటు చేసిన సిపిఐ మండల సమితి సమావేశంలో శనివారం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాం ప్రసాద్ అన్నారు. ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ అంటే కష్టజీవుల పార్టీ అని, పేదల పార్టీ అనునిత్యం ప్రజల మధ్య ప్రజల కోసం అనేక ప్రజా సమస్యల గురించి పోరాడుతూనే ఉంటుందని, ప్రజల కోసమే అనేక ప్రజా సమస్యలు పరిష్కరించబడుతుందని, ప్రజల కోసమే కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని వారి అభివృద్ధి కోసం పోరాడుతుంటుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, ఆచంటి ప్రసాద్, మండల కార్యదర్శి కోడె రమేష్, నెల్లబోయిన రవి, భట్టి సంతోష్, హరినాథ్, సమ్మక్క, గార రాంబాబు, వెంకటేష్, శ్రీను, ప్రసాదు, సుధాకర్, శెట్టిపల్లి రమేష్, బొగ్గుల రాఘవయ్య,తదితరులు పాల్గొన్నారు.

పెద్ద నాయకున్ని కోల్పోవడం బాధాకరం

నవతెలంగాణ-ములుగు

పేద ప్రజలు అన్న, మున్నూరు కాపు ప్రజలు అంటే అభిమానించే ప్రియతమ నేత నల్లెల్ల కుమార స్వామిని కోల్పోవడం బాధాకరమని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ అన్నారు.నల్లెల్ల కుమార్ స్వామి మూడో రోజు కర్మకు శనివారం హాజరైన రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ కుమారస్వామి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కుమారస్వామి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులుగా, టాటా ఏసీ అసోసియేషన్, మేస్త్రీల సంఘం జిల్లా అధ్యక్షులుగా పేద ప్రజల పెన్నిధిగా, మున్నూరు కాపుల కుల బాంధవుగా రాజకీయంగా, పార్టీలకు అతీతంగా ఎన్నో సేవలందించిన కుమారస్వామి మతిని జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయన జీవితంలో చేసిన సేవలను జిల్లా ప్రజలు, మున్నూరు కాపు ప్రజలు పెద్దలు, పార్టీల నాయకులు, పేద ప్రజలు స్థిరసాయిగా గుర్తుంచుకొని ఆయన ఆత్మను శాంతి చేకూర్చే విధంగా దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర యూత్ జనరల్ సెక్రటరీ పరమేశ్వర్ పటేల్, పైడాకుల అశోక్ పటేల్, సకినాల శశికాంత్ పటేల్, పిట్టల మధుసూదన్ పటేల్, సిరికొండ బలరాం పటేల్, ఆకుతోట చంద్రమౌళి పటేల్, మిల్కురి ఐలయ్య పటేల్, గందె శ్రీను పటేల్, సుంకరి రవీంద్ర పటేల్, మామిడి శెట్టి కోటి పటేల్, గంద్రత్ జయకర్ పటేల్, మున్నూరు సంఘం పెద్దలు పాల్గొన్నారు.

శక్తివంతమైన ఆయుధం చదువు ఒక్కటే

ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ప్రపంచంలో అత్యంత శక్తి వంతమైన ఆయుధం చదువు ఒక్కటేనని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో సర్కారు బడులకు మహర్దశ లభించిందని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. శనివారం చిల్పూర్ మండలం రాజవరం, చిన్న పెండ్యాల, ఘన్‌పూర్ మండలకేంద్రంలో, చాగల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు - మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ఈజీఎస్ నిధులతో కలిపి మొత్తంగా రూ. కోటి 31లక్షల పైగా అంచనా వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి, సర్పంచులు మామిడాల లింగారెడ్డి, మారెపల్లి తిరుమల, క్రిష్టా మోహన్ రెడ్డి, పోగుల సారంగపాణి, సురేష్ కుమార్ అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి సీడీఎఫ్ ఐదు కోట్లలో రెండున్నర కోట్లు, మరో రెండున్నర కోట్లు నియోజకవర్గంలోని పాఠశాలల అభివృద్ధికై ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, డీఈఓ రాము, ఎంపీపీ కందుల రేఖాగట్టయ్య, బొమ్మిశెట్టి సరితా బాలరాజు, ఎంపిటిసిలు మారేపల్లి లలితాదేవి, శ్యాం రెడ్డి, కనకం స్వరూపాగణేష్, చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, కో ఆర్డినేటర్ పోలేపల్లి రంజిత్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ చిగురు సరిత, మహిళా నాయకులు పావని, జ్యోతి రెడ్డి, మౌనిక, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు.



కనీస వేతన జీఓలను వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్రంలో వివిధ రకాల పనులు చేస్తున్న కార్మిక వర్గానికి కనీస వేతన జీవోలు లా గెజిట్ 5 జీవోలు వెంటనే ఇవ్వాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్‌టియు) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం అన్నారు. భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్‌టియు మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు కొత్తపెల్లి రవిలి అధ్యక్షతన శనివారం మహబూబాబాద్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి సూర్య మాట్లాడుతూ 63 కనీస వేతన చట్టపు జీవోలను కేసీఆర్ ప్రభుత్వం విడుదల చేయడం లేదని ఆరోపించారు. బంగారు తెలంగాణ అంటున్న కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో 63 లక్షల మంది వివిధ రకాల కార్మికుల శ్రమను యజమానులు దోచుకుంటున్న స్పందించడం లేదన్నారు. 73 కనీస వేతనాలు జీవులను తక్షణం విడుదల చేస్తూ గెజెట్టు ముద్రించకపోతే పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు.దేశ ప్రజలకు మంచి రోజులు వస్తాయి అని చెప్తూ అధికారంలోకి వచ్చిన దేశ ప్రధాని మోడీ కార్మికుల పోరాట సాధించుకున్న 43 చట్టాలను ఒక కలంపడుతో రద్దు చేశారు అన్నారు. నాలుగు లేబర్ కోడ్ లా పేరుతో 44 కోట్ల మంది కార్మిక వర్గాన్ని శ్రమను దోచుకోవటంతో పాటు కట్టు బానిసలుగా మారుస్తున్నారని ఆయన ఆరోపించారు. కార్పొరేట్ కంపెనీలకు వారి దోపిడీని యదేచ్ఛగా కొనసాగించడానికిఎర్ర తివాచి అంబానీలకు పరుస్తున్న మోడీ ప్రభుత్వం విధానాలపై ఉద్యమించాలని సూర్య మన్నారు. ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి జి రామయ్య మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో అసంఘటితరంగాల కార్మికులను ఐఎఫ్టియు సంఘం కింద సమీకృతులు చేయటానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.భారత కార్మిక సంఘాల సమైక్య(ఐఎఫ్‌టియు)మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా, కంటి సూర్యం, సహాయ కార్యదర్శి కె భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు జక్కుల యాకయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఈరెల్లి మల్లేష్, లచ్చన్న, రంగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఫైండ్ల యాకయ్ పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

నవతెలంగాణ-జఫర్‌గఢ్

మండలంలోని ఉప్పుగల్ గ్రామ శివారులో పేకాట శిబిరంపై ఎస్సై బి.మాధవ్ గౌడ్ శనివారం దాడి చేసి పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ 1950 నగదు, ప్లేయింగ్ కార్డ్స్,4 సెల్ ఫోన్లు, ఒక స్కోర్ షీట్ సీజ్ చేసి వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

సెయింట్ అగస్టైన్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని సెయింట్ ఆగస్టైన్ పాఠశాలలో విద్యార్థినులను లైంగికంగా వేధింపులకు గురి చేసిన పాఠశాల ఉపాధ్యాయులు,వ్యాయామ ఉపాధ్యాయుడు, వాచ్మెన్‌లపై ఫోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరుతూ శనివారం ఆమ్ ఆద్మీ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం సివైఎస్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలోని సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం సివైఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ మాలోతు సురేష్ బాబు మాట్లాడుతూ గతంలో కూడా ఈ పాఠశాల వివాదాలకు కేంద్ర బిందువుగా ఉందని, గతంలో ఈ పాఠశాల మీద షోకాజు నోటీసులు కూడా విద్యాశాఖ అధికారులు జారీ చేశారనీ గుర్తు చేశారు. ప్రస్తుతం ఈ సంఘటన జరగటం బాధాకరమని,విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గురువులే ఇలాంటి కీచక పనులు చేయటం సభ్య సమాజానికి అవమానకరమని ఉపాధ్యాయులైన ఖదీర్, రవి పిఈటి రాంబాబు,వాచ్మెన్ శ్రీను, బస్సు డ్రైవర్ బిచ్చులను తల్లిదండ్రులు ప్రశ్నిస్తే పాఠశాల యాజమాన్యం వారి సిబ్బందికే వత్తాసు పలుకుతున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా నాయకులు గుగులోతు శరత్ నాయక్, నల్లగుంట రాజేందర్ పటేల్ పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆంగోతు వెంకన్న పిలుపునిచ్చారు. శనివారం మహబూబాద్ కేంద్రంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంగోత్ వెంకన్న మాట్లాడుతూ గిరిజన సంఘం మూడవ మహాసభలు నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో జరుగుతాయన్నారు. ఈ మహాసభలో గిరిజనుల అభివృద్ధి గిరిజనులు పై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు చట్టాలపై అణిచివేత పై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలో మూడు రోజులపాటు అనేక తీర్మానాలు ఈ మహాసభ చేయబోతుంది అన్నారు. ఈ మహాసభకు మాజీ ఎంపీ బృందాకరత్, ఆదివాసి అధికార రాష్ట్ర మంచ్ హాజరవుతున్నారు. ఈ మహాసభకు మహబూబాద్ జిల్లా నుంచి గిరిజనులు తరలిరావాలని కోరారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బానోతు సీతారాం నాయక్, గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు మాలోత్ కిషన్ నాయక్, ప్రకాష్ సెర్జి నాయక్ పాల్గొన్నారు.

విద్యతో కూడిన విలువలను నేర్పించడమే లక్ష్యం

నవతెలంగాణ-మహబూబాబాద్

విద్యతో కూడిన నైతిక విలువలను విద్యార్థులకు నేర్పించడమే లక్ష్యంగా మానుకోట శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో విద్యాబోధన చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ దాసరి మధు తెలిపారు. శనివారం మహబూబాబాద్‌లోని శ్రీ చైతన్య విద్యాలయంలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా ఫ్యామిలీ గ్లోరీ వేడుక నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ వేడుకలో విద్యార్థులు తల్లిదండ్రులు అనుభూతి ఆప్యాయతను పంచుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులకు పాదపూజ చేసి ఆశీర్వచనం పొందినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి కుటుంబం సాంప్రదాయం నైతిక విలువలు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమాజం పట్ల అవగాహన కల్పించి వారిని సమాజంలో ఉన్నతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా శ్రీ చైతన్య ఉపాధ్యాయ బృందం కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య డీజీఎం చేతన్,ఆర్ఐ జయప్రకాష్, నాగేంద్ర,వైస్ ప్రిన్సిపాల్ భార్గవి, డీన్ లక్ష్మీనారాయణ, నల్ల మధుసూదన్, ఉపేందర్, పాల్గొన్నారు.

మూడు జిల్లాల స్థాయి షటిల్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-గార్ల

మండలంలోని సీతంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని కస్నాతండాలో మూడు జిల్లాలు స్థాయి షటిల్ టోర్నమెంట్‌ను ఎస్సై బానోత్ వెంకన్న, బానోత్ లావణ్య, ఇల్లందు నియోజకవర్గ మహిళ నాయకురాలు, ఎంపిటీసి గుండె బోయిన నాగమణిలు శుక్రవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి అధునిక కాలంలో యువత చేడు అలవాట్లకు బానిస కాకుండా యువతకు ఇలాంటిఆటలు ఎంతో గాను ఉపయోగపడతాయని అన్నారు.ఆటలలో గెలుపు ఓటములు సహజమని ఎలాంటి ఘర్షణ వాతావరణానికి తావు ఇవ్వకుండా స్నేహ పూర్వకంగా క్రీడలు ముగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, టిటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాళోత్ శివ, ఎటిఎఫ్ జిల్లా నాయకులు గుండెబోయిన వీరభద్రం, గ్రామ పెద్దలు జి. వీర్యా నాయక్, యువత్ నాయకులు భూక్య దేవ్ సింగ్, బాణోత్ శ్రీనివాస రావు, మాళోత్ మంగిలాల్, ప్రసాద్, వెంకటేష్, సాయి, జయంత్, సంపత్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ బి బాయీజ్ క్లబ్‌కు అవార్డుల పంట

నవతెలంగాణ-జనగామ

శుక్రవారం రాత్రి జనగామలో జరిగిన లయన్స్ ప్రాంతీయ మహాసభ హరిహరన్ రీజియన్ మీట్‌లో ఈ సంవత్సరం ప్రారంభంలో స్థాపించిన లయన్స్ క్లబ్ జనగామ బి బాయిజ్‌కు అనేక అవార్డులు లభించాయి. బుక్క బాలబర్వాజ్ చార్టర్ అధ్యక్షునిగా స్థాపించిన ఈ క్లబ్ పాల్గొన్న తొలి ప్రాంతీయ మహాసభలో మెంబర్షిప్ గ్రోత్ అవార్డుతో పాటు మరో నాలుగు సేవా కార్యక్రమాల అవార్డులు, ఉత్తమఅధ్యక్షుడు బాలబర్వాగ్, కార్యదర్శి ఎల్. కిశోర్, కోశాధికారి బాలరాజుతో పాటు కమిటెడ్ చైర్మెన్‌గా కన్న శ్రీనివాస్‌కు అలాగే థర్డ్ బెస్ట్ క్లబ్, బ్యానర్ ప్రెజెంటేషన్ అవార్డులు రీజియన్ చైర్మన్ దోర్నాల వేంకటేశ్వర్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా తమను అభినందించిన నాయకులకు అధ్యక్షుడు కృజ్ఞతలు తెలిపారు.

సర్వే పేరుతో కాలయాపన

- లబ్ధిదారులను మోసం చేస్తే సహించేది లేదు
- సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ

సర్వేల పేరుతో ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టా లబ్ధిదారులను మోసం చేస్తే సహించేది లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అన్నారు. శనివారం రోజున మూడో విడత ఇంద్రమ్మ లబ్ధిదారుల జనరల్ బాడీ సమావేశం చాకలి ఐలమ్మ నగర్‌లో సిపిఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగాహాజరైన కనక రెడ్డి మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలం నుండి మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారుల పట్టాలు ఇచ్చి స్థలం చూపించడం మరిచి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పినేటికి 5 సంవత్సరాలు పూర్తి అవుతున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేయకపోవడం అసమర్ధ పాలనకు నిదర్శనం అని అన్నారు. మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చే విషయంలో పట్టణంలో సర్వే నిర్వహించి లబ్ధిదారులు ఎంపిక చేస్తామని చెప్పి వారితో పాటు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారిని కూడా సర్వే చేయడం హేయమైన చర్య అన్నారు.గతంలోఅధికారుల పర్యవేక్షణలో గుర్తించిన 660 మందిని లబ్ధిదారులను గుర్తించి లిస్టు తయారుచేసి మళ్లీ సర్వే పేరుతో లబ్ధిదారులకు అన్యాయం చేసే విధంగా జనగామ జిల్లా కలెక్టర్ సర్వే పేరుతో కాలయాపన చేస్తూ మోసం చేయాలని చూస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. గతంలో గుర్తించిన 600 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చిన తర్వాత మిగతా ఆరులైన ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ పేదల పక్షపాతిగా ఉండాలంటే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులకు పంపిణీ చేసి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని వారు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మూడో



విడత ఇందిరమ్మ లబ్ధిదారుల పోరాట కమిటీ అధ్యక్షులు కళ్యాణ లింగం, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు బాల్న వెంకట మల్లయ్య, రామావత్ మీట్యా నాయక్, ఎండి గౌసియా, భాషపాక విష్ణు, వెంకటేష్, ఉమా, నాజియా, వినోద్, మైబెల్లి, చందు, శశిరేఖ, అబ్రహం లింకన్, ఎర్ర అనిత, శాంత, జయ, ఉమా, భవాని, కర్ణ పద్మ, బలమని భాగ్య, టాక్ ఆనంద్ కౌర్, రాజు, మల్లేష్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

మట్టి రోడ్లను తలపిస్తున్న తారు రోడ్లు

దుమ్ము ధూళితో అనారోగ్య సమస్యలు - పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలో గత రెండు వారాల పాటు పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో మట్టి తోలకం మూలంగా రోడ్లు మట్టితో, మట్టి దెబ్బలతో నిండి ఉండటంతో పలువురు ఇబ్బందులు పడుతున్నారు. మొరం తోలకాలు చేపడుతున్న ట్రాక్టరులపై పట్టాలు కప్పి ఉంచకుండా, వెనుక డోర్లు పెట్టకుండా ఇష్టపూర్వకంగా ట్రాక్టర్లు నడుపుతుండటంతో రోడ్లపై మట్టి పెల్లలు పడి, దుమ్ము, ధూళితో అటు వాహన దారులు, ఇటు పాదచారులు నానా అవస్థలు పడుతున్నారు.వీటితో పాటు మిషన్ భగీరథ పనులను అసంపూర్తిగా నిలిపివేసి రోడ్లపై ఎక్కడి మట్టి దిబ్బలను అక్కడే వదిలి చేయడం తో పలువురు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మట్టి తోలకాలు ఇష్ట రీతిన చేపట్టుతుండటంతో తారు రోడ్లు మట్టి రోడ్లను తలపిస్తున్నాయి.మట్టి తొలకాలు చేపడుతున్న వాహనాల రాకపోకల మూలంగా విపరీతమైన దుమ్ము, దూళీ గాలిలోకి వెదజల్లుతుండటంతో ప్రజలు ముఖ్యంగా చిన్న పిల్లలకు శ్వాసకోశ,ఊపిరితిత్తుల వ్యాధులు, చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని పలువురు అందోళన వ్యక్తం చేస్తున్నారు. మట్టి రోడ్లపై పడటంతో కొంతమంది గృహిణులు వారి ఇండ్ల ముందు మట్టి దిబ్బలను తొలగించి శుభ్రం చేసుకుంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల





ప్రజలు అసంతృప్తిని వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైన ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి పట్టాలు లేకుండా ఇష్టారీతినమట్టి తొలకాలు చేపడుతున్న ట్రాక్టర్ల పై నిఘా ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకోవాలని, మట్టితో నిండిన రోడ్లను శుభ్రం చేయించి దుమ్ము దూళీ భారీ నుండి ప్రజలను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

లబ్దిదారులకు వెంటనే రుణాల మంజూరు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

టిఎస్ ఐపాస్ ద్వారా 12యూనిట్లకు వివిధ రకాల అనుమతులను మంజూరు చేయాలని, ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం లబ్దిదారులకు బ్యాంకు రుణాలను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో టిఎస్ ఐపాస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 12 యూనిట్‌కుగాను 21 ధరఖాస్తులు అందాయని, అందులో 19 ఆమోదం తెలుపగా ఒకటి తిరస్కరించామని, మరొకటి పురోగతిలో ఉందన్నారు. 112 యూనిట్స్‌కు సంబంధించి 20 కోట్లతో 105 మంది లబ్దిదారులకు ఉపాధి అవకాశాలు దక్కుతాయాన్నరు. టి ప్రైడ్ పథకం ద్వారా ఎస్సీ-5, ఎస్టీ-18, వాహనాలు అనుమతి మంజూరు చేసినట్లు చెప్పారు. ప్రధాన మంత్రి ఎంప్లాయి మెంట్ జనరేషన్ స్కీం కింద 75 యూనిట్లకు 29 యూనిట్లకు ఆమోదం తెలిపినట్లు వివరించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిల్లా అధికారి రమేష్, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీధర్, ఎప్పీడిసిఎల్ ఎస్సీ వేణుమాధవ్, ఆర్డీఏ శ్రీనివాస రావు, ఎస్సీ కార్పోరేషన్ ఇడి వెంకన్న, సిటిఓ, పోకల లింగయ్య, డిక్కి రాజేశ్వరి పాల్గొన్నారు.

ఏఐసీసీ జాతీయ కాంగ్రెస్ ప్లీనరీలో గూడూరు నాయకులు

నవతెలంగాణ-గూడూరు

ఛత్తీస్‌ఘడ్ రాయపూర్‌లో జరుగుతున్న ఏఐసిసి జాతీయ కాంగ్రెస్ ప్లీనరీలో గూడూరు కాంగ్రెస్ నాయకులు మండలాధ్యక్షులు కత్తి స్వామి, యూత్ నాయకులు బుడిగ సతీష్ గౌడ్‌లు పాల్గొన్నారు. జాతీయ స్థాయిలో జరుగుతున్న సదస్సుకు హాజరు కావడం సంతోషంగా ఉందన్నారు.

నాటి "మధురానుభూతులు-జ్ఞాపకాలు" - సీహెచ్ చంద్రమౌళి

నవతెలంగాణ-బచ్చన్నపేట

ఉదయమే లేవడాలు - బయటకు పోవడాలు
స్కూలుకు రావడాలు - మైకులో గేయాలు
తరగతి గదిలో అటెండెన్సలు - టీచర్లతో డిస్కర్షన్స్ లేని పాఠాలు
టీచర్ అంటే భక్తి, భయాలు - చేతిలోనే నిమిరి ఉండే పుస్తకాలు
వినయంతో కూడిన జీవితాలు - విశాల గ్రౌండ్‌లో ఆట పాటలు
బెత్తంతో చేతులపై కాళ్లపై శిక్షలు - చత్రీలు లేక గోనె సంచులు
చెప్పులు లేకుండానే తిరుగడాలు-విత్తములేక కొనలేని ఐసు క్రీములు
రూపాయికి కిరాయి సైకిళ్ళు - బ్లాక్ అండ్ వైట్ టీ వి.లు - అవి కొందరికే పరిమితాలు - కో ఎడ్యుకేశన్ స్కూళ్లు - స్నేహితుల మధ్య దూరాలు - వేసవిలో బావులు చెరువుల్లో ఈదడాలు - అప్పుడప్పుడు స్నేహితుల మధ్య అలగడాలు మళ్లీ కలవడాలు. ఎన్ని గదులున్న సాటి రావు తరగతి గదులు.ఆ తరగతి గదులే స్నేహానికి జీవితానికి అడుగులు వేసే తొలి బీజాలు.ఆ బీజాలే వక్షమై శాఖోపశాఖలుగా ఎక్కడెక్కడికో విస్తరించి కలుసు కోపోతున్న తరుణం. అదే ఆత్మీయ సమ్మేళనం.

ఘనంగా జరిగిన లయన్స్ హరిహరన్ ప్రాంతీయ మహాసభ

నవతెలంగాణ-జనగామ/జనగామ కలెక్టరేట్

అవసరార్తులను అవసర సమయంలో ఆదుకొనే సంస్థ లయన్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌కు విరాళాలు ఇవ్వడం ప్రతి ఒక్కరూ అలవర్చు కోవాలని ఆ సంస్థ ఏరియా లీడర్ లయన్ డా. బాబూ రావు కోరారు. శుక్రవారం రాత్రి జంగామలోని ఎస్ఎస్ఎన్ గార్డన్స్ ఆవరణలో జరిగిన 1వ రీజియన్ ప్రాంతీయ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.హరిహరన్ రీజియన్ మీట్ పేరుతో జరిగిన ఈ కార్యక్రమానికి రీజియన్ చైర్మన్ దోర్నాల వేంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. రీజియన్ ప్రథమ మహిళ అనిత జ్యోతి ప్రజ్వలన చేయగా జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు వేడుకను ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని తక్షణం ఆదుకునే సీవా సంస్థ లయన్స్ అని జాతీయ మల్టీపుల్ స్థాయిలో వరంగల్ ఉమ్మడి జిల్లాలకు చెందిన 320ఎఫ్ అన్ని రకాల సేవా రంగాలలో ముందంజలో ఉందన్నారు.లయన్స్ క్లబ్స్ ద్వారా లయన్స్ ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని వారి అవసరాలకనుగుణంగా సేవా చేస్తున్న క్లబ్‌ల సారదులను ఆభినందించారు. వీరి పిలుపుకు స్పందించి లయన్స్ ఫౌండేషన్‌కు వెయ్యి అమెరికన్ డాలర్ల చొప్పున విరాళం ఇచ్చుటకు ముందుకు వచ్చిన లయన్ నాయకులు ఇ. నరేందర్, బి. కైలాసం, వి. నరసింహ రెడ్డి, సిహీచ్ రవీందర్ రెడ్డి, ఎం. వేణుగోపాల్, జిల్లా రాజేశ్వర్ రావు, బి. బాలభరద్వాజలను జిల్లా గవర్నర్ అభినందించారు. రీజియన్ పరిధిలోని జనగామ మిలీనియం, ఆబాద్, శ్రీసాయి, ఒంశాయి, బచ్చాన్నపేట్, గ్రేటర్, బిబాయుజ్, సెంటినేయల్, పాలకుర్తి, ముత్తారం, దేవరుప్పుల క్లబ్‌ల భాద్యులు గత ఎనిమిది మాసములలో నిర్వహించిన సేవా కార్యక్రమముల వివరాలను తెలియ పరుస్తూ ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ ఎకరూప దుస్తులు ధరించి, అద్భుత నత్యలతో అలరింపజేస్తు శోభాయమానంగా బ్యానర్ ప్రెజెంటేషన్ చేసారు. ఉత్తమ సేవలందించిన వారికి అవార్డు లు ప్రధానం చేసిన ఈ వేడుకలో వైస్ జిల్లా గవర్నర్‌లు ఎన్. వెంకటేశ్వర రావు, కుందూరు వెంకట్ రెడ్డి, మాజీ గవర్నర్లు డా. ది. లవకుమార్ రెడ్డి, కాసం అంజయ్య, ముచ్చ రాజి రెడ్డి, పోకల చందర్, కెసి జాన్ బన్నీ, పొట్ల పల్లి శ్రీనివాస రావు, జిల్లా నాయకులు నాగబండి రవీందర్, అల్లాడి ప్రభాకర్ రావు, చంద్రగిరి ప్రసాద్, రీజియన్ మీట్ చైర్మన్ కుర్రెంల యాదగిరి, ఏనుగు నర్సిరెడ్డి, శ్రీరామ్ శ్రీనివాస్, మార్కల యాది రెడ్డి, ఆకుల మహేష్ కుమార్, క్రిష్ణ జీవన్ బజాజ్, ఉషామార్త, జి. ప్రమోద్ కుమార్, రేగురి వెంకన్న, కే. రాంగోపాల్ రెడ్డి, డి.వెంకట స్వామి, డా. బైరి లక్ష్మీనారాయణ, వనం గోపాల్ రావు, జోన్ చైర్మన్‌లు జిల్లా రాజేశ్వర్, కే.రాజశేఖర్ రెడ్డి, ఏ.రాఘవరావు, రీజియన్ కార్యదర్శి కర్రే కృష్ణ తదితరులు పాల్గొనగా మాస్టర్ ఆఫ్ సెర్మోనిగా పెండం వేణుమాధవరావు వ్యవహారించారు. ఈ సందర్భంగా ప్రచురించిన అగ్రగామి ప్రత్యేక సంచికను ముఖ్య అతిథి ఆవిష్కరించారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ
ఆదివారం 26 ఫిబ్రవరి 2023





పట్టణాలకు ధీటుగా పల్లెల అభివృద్ధి

నవతెలంగాణ-టేకుమట్ల

పట్టణాలకు ధీటుగా పల్లెలను అభివద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో పాటుగా రాఘవ రెడ్డిపేట గ్రామాల్లో చేస్తున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంద న్నారు. నూతనంగా ఏర్పడిన మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తున్న ఘనత ఎమ్మెల్యే గండ్రకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, స్థానిక సర్పంచి పొలాల సరోత్తమ్ రెడ్డి, ఎంపిటిసి సభ్యులు ఆది సునీతరఘు, గంధం వజ్ర, సారయ్య, ఉపసర్పంచ్ నిమ్మల స్వామి, బిఆర్ఎస్ యువజన నాయకులు పాల్గొన్నారు.

అవగాహనతోనే హెచ్ఐవీ నియంత్రణ

నవతెలంగాణ-శాయంపేట

ఎయిడ్స్ హెచ్ఐవీ వ్యాధి పట్ల ప్రజలు చైతన్యవంతులై అవగాహన కలిగి ఉన్నప్పుడే నియంత్రణ సాధ్యమవుతుందని చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ జ్యోతి అన్నారు. శాయంపేట జీపీలో శనివారం చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్‌క్యాంపును ముఖ్యఅతిథి సర్పంచ్ కందగట్ల రవి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్, టిబి సుఖ వ్యాధుల పైన ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. హెచ్ఐవి సోకిన వారి పరీక్ష ఫలితాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, జోనల్ సూపర్వైజర్ కుమారస్వామి, లింక్ వర్కర్ స్వప్న, ఆశా ప్రేమలత పాల్గొన్నారు.

గొర్రెలకు నట్టల మందుల పంపిణీ

నవతెలంగాణ-కాజీపేట

గ్రేటర్ వరంగల్ కాజీపేట మండలం 45వ డివిజన్ పరిధిలోని రాంపేట నందు స్థానిక కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వరరావు శనివారం గొర్రెలకు మేకలకు నట్టల మందు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంవత్సరానికి రెండుసార్లు నట్టల మందులు గొర్రెలకు మేకలకు వేయడం జరుగుతుందని, నట్టల మందులు వేయిస్తే గొర్రెలు మేకలు అనారోగ్యాల బారిన పడకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా సొసైటీ చైర్మన్ వనం రెడ్డి, యాదవులు వైద్య సిబ్బంది స్థానిక నాయకులు పాల్గొన్నారు.

చదువు తోపాటు క్రీడలపై ఆసక్తి చూపాలి

నవతెలంగాణ-ఐనవోలు

మండలం ఉడుతగూడెం ప్రాథమిక పాఠశాలలో శనివారం ప్రభుత్వాదేశానుసారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం ను ప్రధానోపాధ్యాయులు చుంచుకాల లింగారావు ఆధ్వర్యంలో నిర్వహించారు.పాఠశాలలో అమలవుతున్నటువంటి తొలిమెట్టు (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమం గురించి,ఎఫ్ఏ-4 లో వారి పిల్లలకు వచ్చిన మార్కులు, గ్రేడులు తెలియజేశారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ బరిగెల ఆరోగ్యం మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు, పాటలు మన సంస్కృతి సంప్రదాయాలను తెలియపరిచే పండుగల గురించి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందించదగిన విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు చిదురాల మమత, తాటికాయల సమత, బరిగెల రాధిక, యాకర ప్రియాంక, చిలుమల యాదమ్మ, గ్యాదర జ్యోతి, తాటికాయల రజిత, మిద్దెపాక ఐలమ్మ, మిద్దపాక తారమ్మ మరియు ఆకులపల్లి రవి పాల్గొని మాట్లాడారు.

ఉచితంగా విద్యార్థులకు టై,బెల్టుల పంపిణీ

నవతెలంగాణ-సంగెం



ఏలుగూరురంగంపేట ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యా యురాలు సుజాత, ఉపాధ్యాయ బృందం సహాయ సహకారాలతో, విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించేందుకు టై, బెల్ట్, బ్యాడ్జీలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ పోతుల ప్రభాకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల చూపించే ఆదరాభిమానాలు రాబోయే రోజుల్లో వారి మంచి నడవడికకు తోడ్పడతాయన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల కోసం టైం బెల్టులు తయారు చేయించి ఉచితంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పద్మ శ్రీనివాస్, పేరెంట్ బండెల రమేష్ బాబు, ఉపాధ్యాయులు రాం సింగ్, కుమార్, అంగన్వాడి టీచర్, ఆయాలు, వంట సిబ్బంది పాల్గొన్నారు.

రేవంత్ యాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-దామెర

ఈనెల 27నపరకాలలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడి చేపట్టనున్న హాత్‌సేహాత్ జోడో కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మన్యం ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేర్చక కేవలం మాటలకు పరిమితమై ప్రజల ఉసురు పోసుకుంటూ ఉన్నాయన్నారు. రేవంత్ రెడ్డి రాక మార్పు కోసం అని అన్నారు. భవిష్యత్తు తరాలు మారాలన్నా భావితరాలు బాగుండాలన్నా కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మరాజ్యం రావాలన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజల కోసము ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు సేవ చేసిందని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామం నుండి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని రేవంత్ యాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలే పాక శ్రీనివాసు, బీరం రజనీకర్ రెడ్డి ,దామెర శంకర్ ,నల్ల సుధాకర్, బిక్షపతి,దండు విజేందర్, కిన్నెర కోటి, తదితరులు పాల్గొన్నారు.

నేత్రాలను సంరక్షించుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట



ప్రతి ఒక్కరు తమ నేత్రాలను సంరక్షించుకోవాలని సర్పంచ్ కందగట్ల రవి అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం శరత్ మాక్సిజన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్యశిబిరం ఏర్పాటుచేయగా ముఖ్యఅతిథిగా సర్పంచ్ రవి పాల్గొని ప్రారంభించారు. 50 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 22 మందికి శుక్లాలుగా వచ్చినట్టు గుర్తించారు, వీరికి ఆరోగ్య శ్రీ పథకం కింద ఉచితంగా ఆపరేషన్ చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుమన్, నేత్ర వైద్య నిపుణులు శ్రీజ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కాటారం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయాని కాటారం సబ్‌డివిజన్ మీడియా కమిటీ అధ్యక్షులు అడువ రమేష్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల రంజిత్ కుమార్, ఉపాధ్యక్షులు వీరమనేని సంపత్ రావు అన్నారు. 24న రాత్రి మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలోని సుద్దాల గ్రామంలో బీజేపీ కార్నర్‌మీటింగ్ న్యూస్ కవరేజ్‌కి వెళ్ళిన మీడియా ప్రతినిధుల పై అధికార పార్టీ నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులపై దాడులు చేస్తే సహించేది లేదని పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వైద్యం అందక ఆరోగ్య కేంద్రంలో రోగి మృతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

వైద్యం అందక ఓ రోగి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన తాడిచెర్లలో శనివారం చోటుచేసుకుంది. మృతురాలు కుటుంబ సభ్యుల పూర్తి కథనం ఆకుల లక్ష్మీ (55) అనే మహిళ కూలిపనుల నిమిత్తం ఉదయం వెల్లుతుండగా పడిపోయింది. గమనించిన తోటి కూలీలు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసు కెళ్లారు.సమయానికి వైద్యాధికారి లేకపోవడంతో ప్రథమ చికిత్స అందక లక్ష్మీ మతిచెందినట్లుగా వాపోయారు. ప్రభుత్వం రూ.లక్షలు ఖర్చుపెట్టి ప్రవేశపెట్టిన ప్రభుత్వ ఆరోగ్య కేంద్రములో రెండు నెలలుగా వైద్యాధికారిని నియమించక పోవడంతో మండల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఖదీర్ ఖాన్ కుటుంబనికి న్యాయం చేయాలి

నవతెలంగాణ-కాటారం

ఖదీర్ ఖాన్ కుటుంబానికి న్యాయంచేయాలని బీఎస్పీ మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్ రామ్మోహన్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఖదీర్‌ఖాన్ మరణానికి కారణమైన పోలీసు యంత్రాంగం నిరంకుశ వైఖరిని నిరసిస్తూ సంబంధిత పోలీస్ ఉన్నత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మెదక్‌జిల్లా పోలీస్ స్టేషన్‌లో చేయని నేరానికి పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించి ఖదీర్‌ఖాన్ మరణానికి కారణమైన పోలీస్ అధికారులపై తగుచర్యలు తీసుకోవాలని కోరారు. అమానవీయ ఘటనలు భవిష్యత్తులో పునరావృతంకాకుండా ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించలని అని అన్నారు. ఖదీర్ ఖాన్ మృతికి కారణమైన అధికారులను శిక్షించడంతోపాటు ఖదీర్‌ఖాన్ కుటుంబానికి రూ.1కోటి ఎక్స్‌గ్రేషియా, భార్యకు ప్రభుత్వఉద్యోగం, ప్రభుత్వమే పిల్లల చదువు బాధ్యత తీసికోవాలని బహుజన సమాజ్ పార్టీ ప్రక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొడ్డు రాజ్ కుమార్, ఎండి.మౌలానా, కోడి పల్లి సందాన్ సింగ్ తది తరులు పాల్గొన్నారు.

నట్టల నివారణ మందులు పంపిణీ

మహాదేవపూర్ : మండలంలోని అన్నారం సెంటర్ పెల్లి నాగ పెల్లి మద్దులపల్లి గ్రామాల్లో శనివారం రోజునగొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లేష్ మాట్లాడుతూ15 5 5 గొర్రెలకు14 81 మేకలకునట్టల నివారణ నివారణ మందు పంపించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి సర్పంచ్ సునీత సురేందర్ప సిబ్బంది సరళరాజబాబు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

సమిష్టిగా పనిచేసి జాతరను విజయవంతం చేయాలి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-రేగొండ

మండలంలోని సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొడవటంచ జాతరను అధికారులు సమన్వ యంతో పనిచేసి విజయవంతం చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర వెంకటరమణరెడ్డి అన్నారు. శనివారం కొడవడంచ ఆలయ ఆవరణలో ఆలయ చైర్మన్ మాదాడి అనిత కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జాతర సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులతో జాతర విజయవంతంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతర విజయవంతం చేసేందుకు ప్రతి అధికారులు వారి వారి ప్రణాళికలతో జాతరను విజయవంతం చేయాలని తెలియజేశారు. వచ్చేనెల 2 నుండి స్వామి వారి బ్రహ్మోత్సవాలు 9 వరకు విజయవంతంగా జరిగేందుకు అధికారులు సమిష్టిగా పనిచేసి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండాచూడాలన్నారు. జాతరలో భక్తులకు తాగునీటితో పాటు వంట వార్పు చేసుకునేందుకు నీళ్లట్యాంకర్‌ను అందుబాటులో ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ఆర్టీసీ వారు భక్తులసౌకర్యం కొరకు పరకాల, భూపాలపల్లి డిపోల నుండి జాతరకు భక్తులను తరలించేందుకు ఆర్టిసి బస్సులను ఏర్పాటు చేయాలని సూచించారు.

జాతరలో అంతరాయం లేకుండా విద్యుత్ ఏర్పాటు చేయాలని సంబంధిత విద్యుత్ అధికారుల కు తెలియజేశారు. అలాగే ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసి భక్తులకు అందుబాటులో ఉంచాలని తెలియజేశారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ సమస్యతలెత్తకుండా జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించాలని పోలీస్‌శాఖను కోరారు. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బంది కలుగకుండా రోడ్ల ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించి రోడ్లను మరమత్తు చేయించాలని పంచాయతీరాజ్ శాఖను కోరారు. జాతరలో దుమ్ము ధూళి లేవకుండా నీళ్ల ట్యాంకర్లతో ఎప్పటికప్పుడు వాటర్‌ఫ్లోరింగ్ చేయించాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు.

అనంతరం స్వామివారి బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, డిఎస్పిరాములు, డిపిఓ ఆశలత, డీఎంహెచ్వో శ్రీరామ్, ఎంపీపీ లక్ష్మీ రవి జడ్పిటిసి విజయముత్యం వైస్ ఎంపీపీ ఉమారాణి విద్యాసాగర్, తహశీల్దార్ షర్ఫుద్దీన్, ఎంపీడీవో సురేందర్ గౌడ్, సర్పంచ్ పబ్బశ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు రవీందర్రావు, ఈవో శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు సంబంధిత అధికారులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కబ్జా భూములను కాపాడాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఎస్సారెస్పీ కబ్జా భూములను కాపాడాలని ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను శనివారం మహిళా సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అదజేశారు. గతంలో 2012-13 సంవత్సరకాలంలో ఎస్సారెస్పీ భూములు కబ్జాకు గురవుతున్న సమయంలో ఈ విషయం ఆనాటి జాయింట్ కలెక్టర్‌గా, 2015లో కలెక్టర్‌గా విధులు నిర్వహించిన వాకాటి కరుణ దృష్టికి వచ్చిందని తెలిపారు. కబ్జాదారుల నుండి ఎస్సారెస్పీ భూములకు రక్షణ కల్పించాలని వినూత్న ఆలోచనతో ఎస్సారెస్పీ కెనాల్ ప్రవహిస్తున్న అనంతసాగర్, చింతగట్టు, బీమారం, పలివెల్పుల, గ్రామాలలోని మహిళా సంఘాలలో ఉన్నటువంటి ఎలాంటి ఆధారం లేని దళిత కుటుంబాలకు చెందిన వారికి కలెక్టర్ ప్రత్యేక నిధుల నుండి చదునుచేసి, బోర్ బావులు, వేయించి కరెంట్ కనెక్షన్‌లు ఇప్పించి కూరగాయాల, పండ్ల తోటల సాగు చెపట్టి అయా గ్రామలలోని మహిళా సంఘాల సభ్యులైన దళితకుటుంబాలకు జీవనోపాధి కల్పించారని తెలిపారు. ఆ రోజునుండి ఈరోజు వరకుదాదాపు 10 సంవత్సరాల నుండి ఈ భూమినే నమ్ముకొని జీవనం సాగస్తున్న వారిపై చింతగట్టు క్యాంప్ ఏరియాలో ఈ మధ్య కాలంలో భూములకు కోట్లలో ధరలు పలకడంతో ఇదే అదునుగా భావించి కొందరు వ్యక్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు దళితుల అధీనంలో ఉన్న భూములను ఎలాగైనా దక్కించకోవాలని(కబ్జా)చేయాలని భయబ్రాంతులకు గురిచేస్తూ పోలీస్ స్టేషన్‌లో కేసులు పెట్టి నానారకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత ఎస్సారెస్పీ అధికారులతో, పోలీస్ అధికారులతో మాట్లాడి ఎస్సారెస్పీ భూముల కబ్జాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, హద్దులు కూడ నిర్ణయించాలని ఈభూములను సాగు చేసుకుంటున్న దళితులకు రక్షణకల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చింతగట్టు నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు మానుకోవాలి : బీఆర్ఎస్

నవతెలంగాణ-గణపురం



భూపాలపల్లి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిపై కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సత్యనారాయణ రా వు చేస్తున్న అసత్య ఆరోపణలను మానుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పొలుసాని లక్ష్మీనరసింహారావు. సర్పంచ్‌నారాగాని దేవేందర్ గౌడ్, ఎంపిటిసి మోటపోతుల శివశంకర్ గౌడ్. సొసైటీ చైర్మన్ పొరెడ్డి పూర్ణ చంద్ర రెడ్డిలు ఆరోపించారు శనివారంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుర్రం తిరుపతి గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాట్లాడుతూ సత్యనారాయణరావు భూపాలపల్లిలో జరిగిన బహిరంగ సభను చూసి విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారన్నారు. మా నాయకుడు అమ్ముడు పోయావాని మాట్లాడుతు న్నావ్. ఎమ్మెల్యేను విమర్శించే స్థాయినీదికాదు అ న్నారు. పార్టీ మారడం గురించి సత్యనారాయణ రావు మాట్లాడుతుంటే ఆయన మెడలో ఉన్న కండువా సిగ్గు పడినట్టు ఉందన్నారు. గుర్తుల కోసం, టికెట్‌ల కోసం పూటకో కండువా మార్చే ఆత్మభిమానం లేని అవకాశావాది సత్యనారాయణ రావు అని తెలిపారు.సత్యనారా యణరావు 2ఎకరాలు భూమి ఉన్ననీకు ఈ రోజు వందల కోట్లు,3 సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి డబ్బులు ఎక్కడినుండి వచ్చింది, భూ కబ్జాలు,అవినీతి, బ్లాక్ మెయిల్ చేసుకుంటూ సంపాదించుకుంటు,నీ పనులను ఇతరుల మీద రుద్దాలని చూస్తున్నావా, అంటూ విమర్శించారు. రేవంత్ రెడ్డి నువ్వు మా నాయకుడు రమణారెడ్డి ని విమర్శించే స్థాయి నీది, ఓటుకు నోటు కేసులో దొంగలా దొరికిపోయిన 420 దొంగవు నువ్వు. అంటూ విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పల్లె ప్రకృతివనాలను పరిశుభ్రంగా ఉంచాలి : శంకర్‌నాయక్

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని ఎలికేశ్వరం గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేసిన నర్సరీని శనివారం ఎంపీడీవో ఎం శంకర్ నాయక్ పరిశీలించారు పాలిథిన్‌బ్యాగులలోవిత్తినవిత్తనాలలో మొలకెత్తిన శాతంను పరిశీలించారు. నర్సరీలో మొ క్కలు పెంచడంలో తీసుకోవాల్సిన చర్యలను పంచా యతీ కార్యదర్శికి వివరించారు. ఎండవేడికి మొక్కలు చనిపోకుండా షెడ్‌నెట్ ఏర్పాటు చేసేనందున సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పెద్దంపేట గ్రామ పంచాయతీలో పల్లె ప్రకతి వనం, నర్సరీ, అంగన్వాడి సెంటర్, తెలంగాణ క్రీడా ప్రాంగణం పని ప్రదేశమును సందర్శించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతంఎండాకాలం ప్రారంభమైనం దున సాయంత్రం వేళలో గ్రామంలోని ప్రజలు పల్లె ప్రకతి వనాలలో ఆహ్లాదకరంగా గడుపుటకు గాను ప్రకతి వనమును ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీ శానిటేషన్ సిబ్బందిచే పరిశుభ్రంగా ఉంచాలని, కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తొలగింప చేయాలని,గ్రామపంచాయతీ ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా ఉదయం వేళలలో చెట్లకు నీటిని పట్టించి ఎండిపోకుండా చూడాలని, ప్రకతి వర్ధనకు వచ్చిన సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించి, ఉల్లాసంగా, ఉత్సాహంగా గడుపుటకు ప్రకతి వనం అందంగా ఉంచాలని తెలిపారు. వారితో ఈజీఎస్ ఏపీవో రమేష్ పంచాయతీ కార్యదర్శి సజన్, వన సేవకు తదితరులు ఉన్నారు.

ఎత్తిపోతల పథకాలు పూర్తి చేయాలని వినతి



నవతెలంగాణ-కాటారం

జయశంకర్ భూపాలపల్లి, పెద్దపెల్లి జిల్లాల్లో విస్తరించి ఉన్న మంథని అసెంబ్లీ నియోజకవర్గంలో పెండింగులో ఉన్న ఎనిమిది ఎత్తిపోతల పథకం ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని మాలభేరి రాష్ట్ర కన్వీనర్ పీక కిరణ్ రాష్ట్ర బిజెపి చీఫ్ బండిసంజయ్ కి వినతిపత్రం అందజేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం వచ్చిన బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షులు బండి సంజయ్ కి తెలంగాణ రాష్ట్ర మాలభేరి ఆధ్వర్యంలో పలు సమస్యలు పరిష్కారం చేయాలని పీక కిరణ్ వినతిపత్రం అందజేశారు. మంథని నియోజకవర్గంలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని, దాటిచర్లలో గల ఎమ్మార్ కంపెనీ వెలికి తీస్తున్న బొగ్గు గనులను జాతీయకరణ చేయాలని, గుంజపడుగ,బోర్లగూడెం, కాలేశ్వరం, దామెర కుంట ప్రాంతాలను వెంటనే మండలాలుగా గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని ,మహాదేపూర్ లో మాడ కార్యాలయ ఏర్పాటు చేయాలని, పోడు భూములకు అక్కుపత్రాలు ఇవ్వాలని, మేడిగడ్డ బ్యాక్ వాటర్ ద్వారా మునుగుతున్న భూములకు నష్టపరిహారం ఇవ్వాలని, మంథని నియోజకవర్గం లోని సింగరేణి భూములు కోల్పోయిన రైతులందరికీ పూర్తిస్థాయిలో నష్టపరి హారం ఇవ్వాలని, కాటారం మండలాన్ని రెవెన్యూ డివిజన్ గా చేయాలని, ఇన్చంపల్లి ప్రాజెక్టుకు తక్షణమే శంకుస్థాపన చేయాలని, కాటారంలో డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఏర్పాటు చేయాలని, కాటారంలో బాలురు బాలికలకు ఎస్ఎంఎస్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని, మంథని నియోజకవర్గం లోని ఇసుక లారీల వల్ల ఆక్సిడెంట్ మరణించినటువంటి కుటుంబాలకు 50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని, దేవదుల ద్వారా మహా ముత్తారం మండలంలోని సింగారం, స్తంభంపల్లి పీకే, రేపులగూడెం, గ్రామాలకు సాగు నీళ్ల ఇవ్వాలని, లావని పట్టాదారుల ఉన్నటువంటి భూములకు పట్టాగా మార్చాలని, కిరణ్ పేర్కొన్నారు.

గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

గిరిజన సంఘం రెండవ జిల్లా మహ సభలు హనుమకొండ రాంనగర్ లోని సంఘం ఆఫీసు లో శనివారం జరిగాయి . ఈ జిల్లా మహ సభలను డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలదండ వేసి ప్రారంభించి ర్యాలీ గా అంబేత్కర్ సెంటర్ నుండి రాంనగర్ వరకు భారీ ప్రదర్శన కొనసాగించారు . ఈ జిల్లా మహ సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన సీపీఎం జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి ,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టీ ఉప్పలయ్య , మత్స్య కార్మికసంగం జిల్ల కార్యదర్శి గొడుగు వెంకట్ రైతు సంగం జిల్లా కార్యదర్శి ఎం చుక్కయ్య ,ఐద్య జిల్ల కార్యదర్శి యల్ దీపా పాల్గొని మాట్లాడుతూ గిరిజన సమస్యలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు అని గిరిజనులకు దేశంలో 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే దగ్గర, గిరిజన యూనివర్సిటీ ఇచ్చే దగ్గర, కేంద్ర ప్రభుత్వం గిరిజనుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపుతుంది అని అన్నారు .

అలాగే గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని, పందుల పెంపకం దారుల ఎరుకల వృత్తిని రక్షించాలని ,గిరిజన బందు ఇవ్వాలి అని, ఆశ్రమ పాఠశాలలు జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేయాలి అని, గిరిజన నీరువుద్యోగులకూ ఉద్యోగా అవకాశాలు కల్పించాలి అని డిమాండ్ చేస్తూ ఈ మహ సభాలకు ముఖ్య అతిథులుగా వచ్చిన నాయకులు డిమాండ్ చేసారు . ఈ మహాసభకు అధ్యక్షత గా డి బాను, పల్లకొండ శ్రీకాంత్ ,తిరుపతి ,జగన్, రమ వ్యవహరించారు.జిల్లా కార్యదర్శి వంకుడోతు వీరన్న నాయక్ మాట్లాడుతూ గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపైన నిరంతరం పనిచేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గిరిజన వ్యతిరేక విధానాల పై ఉద్యమిస్తునే వాగ్దానాల అమలు కోసం రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తామన్నారు.ఈ సభ లో నరసింహ ,సిద్దు ,రాధిక, సమ్మయా ,లౌడియా డీజే లాలు, సుమలత, తదితరులు పాల్గొన్నారు.



జీపీల అభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం

నవతెలంగాణ-సంగెం

తెలంగాణ ప్రభుత్వం గ్రామపంచాయితీల అభివద్ధికై కట్టుబడి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, గ్రామాలను మునుపెన్నడు లేని విధంగా తీర్చి దిద్దుతున్నారన్నారు.శనివారం మండలంలోని కుంటపల్లి గ్రామంలో ఎమ్మెన్నార్ ఈజీఎస్ కింద విడుదలైన 20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవనానికి ఎంపీపీ కందగట్ల కళావతి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఆమె మాట్లాడుతూ కుంటపల్లి నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి 20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మంజూరీ చేయించారని ఈ సంధర్భంగా కతజ్ఞతలు తెలియజేశారు.మండలంలోని 13 నూతన గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు అయ్యాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కందగట్ల నరహరి, సర్పంచ్ కావటి వెంకటయ్య, ఉపసర్పంచ్ జక్క దూడయ్య, మాజీ సర్పంచ్ లింగయ్య,నాయకులు జగన్నాథచారి,స్వామి, మొగిలయ్య,చిర గోపి,చిర ఆనంద్,నాగార్జున శర్మ గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కేసిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికావు

నవతెలంగాణ-కాటారం

తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాటారం పిఎసిఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి పార్టీ సంస్థాగత సమావేశంలో పాల్గొన్న బండి సంజయ్ ఇష్టానుసారంగా మతిస్థిమితం లేకుండా సీఎం కేసీఆర్ పైన కేటీఆర్ పైన ఆడబిడ్డ కవితక్క పైన అనుచిత వాక్యాలు చేయడాన్ని ఖండించారు. తెలంగాణ రాష్ట్రం రాకపోతే రాష్ట్రంలో షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలయ్యేవా అని వారు సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకుడు హుజూరాబాదులో పర్యటించిన బండి సంజయ్ సమావేశంలో ఏ ఒక్క కార్యకర్త అయిన ఇతర పార్టీలకు చెందిన వారు చేరికలు జరిగాయా అని ఆయన ప్రశ్నించారు. బిజెపి పార్టీ పైన విశ్వాసం లేదు అనడానికి ఇదే నిదర్శనం అని ఆయన దుయ్యబట్టారు. ఇకముందు టిఆర్ఎస్ పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రతిఘటన ఎదుర్కోక తప్పదని చల్లా నారాయణరెడ్డి హెచ్చరించారు. హిందుత్వం ముసుగులో మతతత్వం పేరిట రెచ్చగొట్టే ప్రకటనలు చేయడాన్ని తప్పు పట్టారు.

హిందూ ధర్మం కోసం కేసీఆర్ యాదాద్రి, కొండగట్టు, వేములవాడ, కాలేశ్వరం తదితర దేవాలయాల అభివద్ధికి 100 కోట్లతో ప్రగతి పనులు చేపడుతున్నారని, ప్రజలు గమనిస్తున్నారని చల్ల నారాయణరెడ్డి గుర్తు చేశారు. కేంద్రంలో అధికారం బీజేపీ పార్టీలో ఉన్న ఎంపీ నియోజకవర్గమైన కరీంనగర్ కు మెడికల్ కాలేజీ కానీ యూనివర్సిటీ కానీ తీసుకొచ్చినావా అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పిఎసిఎస్ చైర్మన్‌చల్లా నారాయణరెడ్డి ప్రశ్నించారు. పత్రిక విలేకరుల సమావేశంఅనంతరం అంబేద్కర్ కూడలిలో బండి సంజయ్ దిష్టిబొమ్మను చల్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కాటా రం మండల టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు డోలి అర్జయ్య, ఎంపిటీసీ బండం రాజమణి, తెలంగాణ వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి దుర్గం మల్లయ్య, గంగారం మాజీ సర్పంచ్ రామిరెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, దుర్గం తిరుపతి, బాలరాజు , బోడ తిరుపతి, వేణు, శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

జిల్లా లీడర్ కాదు గల్లీ లీడరే

నవతెలంగాణ-టేకుమట్ల

స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిపై బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడిని అని చెప్పుకుంటూ అసత్యపు ప్రచారాలు చేస్తున్న వ్యక్తి జిల్లా లీడర్ కాదని గల్లి లీడరే అని బిఆర్ఎస్ పార్టీ మండల యువజన నాయకుడు నానవేణి కుమార్ యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటూ స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిపై అవగాహన లేని, అర్థరహిత మాటలు మాట్లాడుకుంటూ పార్టీ కార్యకర్తలను అయోమయానికి గురి చేయడం సిగ్గుచేటు అన్నారు. మాజీ స్పీకర్, ప్రస్తుత ఎమ్మెల్సీ మధుసూదనా చారి శాసనసభ ఎన్నికల్లో ఓటమికి కారణం ఏందో మండల ప్రజలందరికీ తెలుసన్నారు.అసత్యపు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకోవడం కాదని, పార్టీ గెలుపు కొరకు పనిచేయాలన్నారు. ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి నియోజకవర్గ ప్రజల అభివద్ధి కొరకే పార్టీ మారాడు తప్ప ఆస్తులు సంపాదించుకోవడానికి, పదవుల కొరకో మారలేదు అన్నారు . బిఆర్ఎస్ పార్టీ అభివద్ధి కొరకు అందరూ పాటుపడాలని, ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని, అలాంటి లీడర్ల నిజా నిజాలు అన్ని బయట పెడతామని, మండలంలో వారిని అడుగు కూడా పెట్టనివ్వమని, తిరగనివ్వమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యువజన నాయకులు శాస్త్రాల రాజు, ఇచ్చాంతుల రాజకుమార్, పోషాల నరేష్, కూకట్ల దేవేందర్, మాట్ల వెంకటేష్, బండెల శ్రావణ్, మచ్చ శ్రీకాంత్, కొండ్ర రాజేందర్, శశి కుమార్,నరేష్ పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డుగా ఉన్న మట్టి తొలగింపు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచర్ల నుంచి ఖమ్మంపల్లి మానేరు బ్రిడ్జి వరకు ప్రభుత్వం నిర్మాణం చేపట్టిన ఆర్‌అండ్‌బి రోడ్డును గతంలో ఉపరితల గని తవ్వకాల్లో భాగంగా తొలగించారు. రోడ్డును తొలగించడంతో నిత్యం ప్రయాణికు లకు ఇబ్బందులకు తలెత్తుతున్నాయని పలువురు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఓసీపీకి అడ్డంగా కరకట్టకట్టి మట్టితో రోడ్డు వేశారు.వేసిన రోడ్డు పూర్తిస్థాయిలో కాకపోవడంతో రోడ్డుకు అడ్డంగా మట్టి పోశారు.దీంతో కట్ట కింది నుంచి ప్రయాణికులు వెళ్లాలంటే నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఎదురవుతుంది పలుమార్లు ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు ప్రజలు ఫిర్యాదు చేయడంతో శనివారం ఎంపిపి ఆధ్వర్యంలో జేసిబి సహాయంతో రోడ్డుకు అడ్డంగా ఉన్న మట్టి కట్టను తొలగించారు.ఇందుకు ఎంపీపీకి మండల ప్రజలు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకులు బొబ్బిలి రాజు గౌడ్, అర్నిఉదయ్, వార్డుసభ్యుడు బండి స్వామి,బిఆర్ఎస్ నాయకుడు రామిడి గట్టయ్య, మల్లన్నటీంసభ్యుడు అర్ని రాజబాబు పాల్గొన్నారు.

పట్టు తప్పితే ప్రమాదమే.?



నవతెలంగాణ-మల్హర్‌రావు

పట్టు తప్పితే ప్రమాదమే అన్నట్లుగా కూలీల పరిస్థితి ఉంది.రోజువారీ కూలి పనులకు వెళుతున్న మహిళ కూలీలను ప్రయివేటు టాటా మ్యాజిక్ వాహన దారులు పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్లడం ద్వారా ప్రయాణం.. ప్రాణ సంకటంగా మారినవైనం మండలంలో చోటుచేసుకుంది. ఉపాధి నిమిత్తం కూలీలు ఓప్రాంతం నుండి మల్హరావు మండలానికి ట్రాలీ వాహనంలో పరిమి తికి మించి ఎక్కి వస్తున్నారు. ఆదమరిస్తే మాత్రం ప్రాణాలకు తీరని ముప్పు వాటిల్లే అవకాశంలేకపోలేదు. మండలంలో నిత్యంకూలీలు చేసేప్రయాణం ప్రమాదకరంగా ఉంటుంది. మండలంలోని కొయ్యూరు, తాడిచర్ల, ఎడ్లపల్లి, వ ల్లెంకుంట తదితర గ్రామాల నుంచి మల్లారం, పెద్దతూండ్ల, గాదంపల్లి గ్రామాలకు మిర్చి, పత్తి తీసేందుకు కూలీలు ట్రాలీలు, ఆటోలలో ఉపాధి నిమిత్తం వస్తుంటారు. కాగా ప్రయాణించాల్సిన వాహనంలో పరిమితికి మించి కూలీలను ఎక్కిస్తుండడంతో అత్యంత ప్రమాదకరంగా కూలీలు ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఉంది. అడ్డు అదుపు లేకుండావాహనాలు నడిపే వారు అత్యాశతో పరిమితికి మంచి ఎక్కించుకొని నడుపుతున్నారు. ఇలాంటి సంఘటన శుక్రవారం కూలీలు ట్రాలీలో అత్యధికంగా ప్రయాణం చేసే ఫోటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రమాదం జరిగితే వారి ప్రాణాలకే ముప్పు వాటిల్లే అవకాశం ఉందని ఇలాంటి సంఘటనలు పునరావృతంకాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కబ్జా కోరల్లో భీమారం శ్యామల చెరువు









చెరువులోనే దేవాలయాల అక్రమ నిర్మాణాలు

బఫర్ జోన్‌లలో పెద్ద భవంతులు

ఆయకట్టు లేక చెరువు తూముల మూసివేత

రెండవ రోజు కొనసాగుతున్న ఐబీ అధికారుల సర్వే

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని భీమారం రెవెన్యూ శివారు శ్యామల చెరువు కబ్జాకు గురవుతున్నట్లు గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదుతో ఐబీ అధికారులు రంగంలోకి దిగారు. శుక్రవారం ఐబీ ఏఈ శ్రీనివాస్ పర్యవేక్షణలో భీమారం శ్యామల చెరువు సర్వేపనులు ప్రారంభమయ్యాయి. రెండవ రోజు శనివారం కూడా ఐబీ ఏఈ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సర్వే అధికారులు డిజిటల్ సర్వే పనులు చేపట్టారు. అయితే చెరువు ఆయకట్టు 10 హెక్టార్లకు మించి ఉండడంతో చెరువు ఎఫ్‌టీఎల్ పరిధి నుంచి 30 మీటర్ల బఫర్ జోన్‌ను కూడా సర్వే అధికారులు గుర్తిస్తున్నారు. ఇరిగేషన్ యాక్టు ప్రకారం ఎఫ్‌టీఎల్ పరిధితో పాటు చెరువు కట్ట నుంచి 30 మీటర్ల బఫర్ జోన్‌లో ఎటువంటి కట్టడాలు నిర్మించకూడదనే నిబంధనలున్నాయి. అయితే అవేమి పట్టించుకోకుండానే కొంతమంది తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఏకంగా చెరువులో మూడు తూములను మూసి వేసి రెండు తూముల వద్ద రెండు దేవాయాల నిర్మాణం చేపట్టారు. అంతేకాకుండా చెరువు కట్ట చుట్టూ బఫర్ జోన్ 30 మీటర్లు వదిలి నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా ఇటు ఐబీ, అటు రెవెన్యూ అధికారులను ప్రసన్నం చేసుకొని ఎన్‌వోసీలు తీసుకొని అక్రమ కట్టడాలను నిర్మించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా అక్రమ కట్టడాలకు అనుమతులు ఇచ్చిన ఐబీ, రెవెన్యూ, కుడా, కార్పోరేషన్ అధికారులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. భీమారం శ్యామల చెరువు శిఖంతో పాటు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో చేపట్టిన అక్రమ కట్టడాలకు పాల్పడిన వారికి నోటీసులు జారీచేసి కూల్చివేసి ప్రజాప్రయోజనాలకు ఉపయోగపడే చెరువును కాపాడి భవిష్యత్తు తరాలకు నీటి ఎద్దడి నివారణకు సహకరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.తొలగించాలని, భవిష్యత్తులో ఇ లాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని, లేకపోతే విద్యార్థి ప్రజాసంకల్ ఆధ్వర్యంలో పోరా టాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి , కలకోటి అనిల్, ఐద్వా పట్టణ అధ్య క్షురాలు వజ్జంతి విజయ,కోశాధికారి బిట్ర స్వప్న, ఎస్ ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు, పైసా గణేష్, రాహుల్, ఎస్ఎఫ్ఐ నాయకులు, రాజేందర్,సురేష్ విద్యార్థినీలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలో ఇటీవల అనారోగ్యంతో బండిశివ అనే యువకుడు మృతిచెందిన విషయం తెలిసిందే. మతుని కుటుంబాన్ని శనివారం మండల ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, మండల కాంగ్రెస్ యువత పరామర్శించి అధైర్యపడవద్దు కాంగ్రెస్ పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. సన్నబియ్యం, నిత్యావసర సరుకులు అందజేసి చేయుతనిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు బండిస్వామి, బొబ్బిలి రాజు గౌడ్, ఆర్ని ఉదయ్, రావుల ఆంజనేయులు, బండి మల్లయ్య పాల్గొన్నారు.

డయాలసిస్ పేషెంట్‌కి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-భూపాలపల్లి

గత పదేళ్లుగా రెండు కిడ్నీలు పాడై డయాలసిస్ మీదనే బ్రతుకీడుస్తున్న కౌటం శంకర్ (34) కు ఆస్ట్రేలియాలో ఉద్యోగం చేస్తున్న తెలంగాణ వాసి నేరుగంటి దుర్గా ప్రసాద్ శంకర్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.40వేల ఆర్థిక సహాయాన్ని అందించి తనదాతృత్వాన్ని చాటుకున్నారు. భూపాలపల్లి జిల్లా కుందూరపల్లి గ్రామనివాసి అయిన శంకర్ కు వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇద్దరు పిల్లలు పుట్టాక తన రెండు కిడ్నీలు పాడవడంతో మంచానికే పరితమయ్యాడు. కడు పేదరికంతో భార్యా పిల్లలను పోషించుకోలేక, వారానికి మూడురోజులు డయాలసిస్ చేపించుకోలేక, కనీసం మం దులు కొనుక్కునే పరిస్థితి లేకపోవడంతో శంకర్ భార్య లావణ్య (రజిత) తన కుటుంబ పోషణను భుజాన వేసుకొని వరంగల్ లోని ఒక పెట్రోల్ పంపు లో పని చేస్తూ భర్తకు ట్రీట్మెంట్ చేపిస్తూ చాలీ చాలని జీవితాన్ని వెళ్లదీస్తుంది. ఈ క్రమంలో కుటుంబ పరిస్థితులను తెలుసుకున్న జిల్లా ఇంచార్జి బాలలసంరక్షణ అధికారి వెంకటస్వామి సదరు సంఘటనను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయగా స్పందించిన దుర్గాప్రసాద్ బాధిత కుటుంబానికి రూ.40వేల ఆర్థిక సహాయాన్ని పంపగా జిల్లా సంక్షేమ అధికారి శామ్యూల్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా శామ్యూల్ మాట్లాడుతూ ఇలాంటి కుటుంబాలకు సహాయాన్ని అందించిన దుర్గా ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా బాలల సంరక్షణ అధికారి వెంకటస్వామి, సీనియర్ అసిస్టెంట్ భాను కిరణ్, బాలల సంరక్షణ అధికారి రాజకొమురయ్య, ఎల్సీపీఓ మొహినొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నేటి రాజకీయాల్లో యువత పాత్ర కీలకం : కార్పొరేటర్



నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రస్తుత రాజకీయాల్లో యువత పాత్ర కీలకమని కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రంలో హసన్‌పర్తి ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు, బీజేపీ రాష్ట్ర సీనియర్ కార్యవర్గ సభ్యుడు స్వర్గీయ శీలం వివేకానందం ద్వితీయ వర్ధంతి వేడుకలను వారి కుటుంబ సభ్యుల ఆధ్వ ర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యుల చేతుల మీదుగా పారిశుధ్య కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రాజక్క, శీలం పథ్వీరాజ్, ఆలేటి సత్యప్రకాష్, దాసరిరాజు, కుమారులు అభిరామ్‌వివేక్, అధిరామ్‌వివేక్, బీజేపీ సీనియర్ నాయకులు మారేపల్లి రామచంద్రరెడ్డి, మాజీ వార్డుమెంబర్ తాళ్ల రమేష్, డివిజ న్ అధ్యక్షులు మేకలహరిశంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్యాంసుందర్, ఉపాధ్యక్షులు బండారి శేఖర్, ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, గంట సత్యం, వెలుగటి తిరుపతిరెడ్డి, పోతరాజు ప్రభాకర్, దాది మదుసుదన్, కందుకూరి శ్రీకాంత్, గుడికందుల క్రాంతి కుమార్, ఆకుతోట సాంబయ్య, జవాన్ భిక్షపతి, మహిళా జవాన్ సుజాత, పారిశుధ్య కార్మికులు, తదితర మిత్రులు పాల్గొన్నారు.



నాగూర్లను కలిసిన నాయకులు

నవతెలంగాణ-నడికూడ

హనుమకొండలోని నాగుర్ల నివాసంలో ఆరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లుకు ఆరె కుల సంఘం నాయకులు పూల బొకే ఇచ్చి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వరికేల కిషన్‌రావు, ఇటుకాల నర్సింగారావు, సురావు బాపూరావు, బోరగాని ర వీందర్, సుకిన శ్రీనివాస్, సుకిన శివాజీ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పేరెంట్-టీచర్ సమన్వయంతోనే విద్యార్థుల భవిష్యత్తు



నవతెలంగాణ-హసన్‌పర్తి

పేరెంట్ టీచర్ సమన్వయంతోనే గురుకుల విద్యార్థుల భవిష్యత్తు ముడిపడిఉందని సీనియర్ ప్రధానోపాధ్యాయుడు పట్టెం శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల విద్యాలయంలో పేరెంట్, టీచర్ సమావేశం ప్రధానోపాధ్యాయుడు అశోక్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ ప్రధానోపాధ్యాయుడు, విజిటింగ్ అధికారి పట్టెం శ్రీనివాస్ హాజరై విద్యార్థుల సమస్యలపై పేరెంట్, టీచర్‌లతో కలిసి చర్చించారు. గురుకుల విద్యాలయంలో విద్యార్థుల సౌకర్యాలు, అసౌకర్యాలపై చర్చించారు. పాఠశాలలో అదనపుటా యిలెట్లు, వసతిగృహాలు, ప్రత్యేకంగా దో బీ ఏర్పాటు, నైట్‌వాచ్‌మెన్‌తో పాటు విద్యార్థులకు మెరుగైన వసతి, రుచికరమైన భోజనం కల్పించేందుకు కృషి చేయాలని తల్లిదండ్రులు కోరారు. ప్రతి ఉపా ధ్యాయుడు పేరెంట్ టీచర్‌గా వ్యవహరించి విద్యార్థులకు మెరుగైన భోజన వసతితో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు అశోక్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విజిటింగ్ అధికారి, సీనియర్ హెచ్‌ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లి దండ్రలు సమన్వయంతో పనిచేసి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రతి గురుకుల విద్యాలయంలో ప్రభుత్వం నుంచి సమకూరే నిధుల ద్వారా వసతులు, విద్యార్థులకు ప్రణాళికబద్ధమైన పాఠ్యాంశాల బోధన జరుగుతుందని వాటికి కావాల్సిన మౌళిక సదుపాయాల కొరత ఉంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి సమస్యలను పరిష్కరించుకోవాలనిదీంతో విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ కమిటీ చైర్మెన్ శ్రీపతి గోపి, కమిటీ సభ్యులు గొల్లపల్లి సంతోష్, సాంబయ్య పటేల్, రమాదేవి, పైడి, ఐలన్న, ఏపీటీ విజయలక్ష్మీ ఉపాధ్యాయులు రాజకుమారి, తులసి, రమాదేవి, స్వజనీ, వినయ్‌కుమార్, కుమారస్వామి, కమలకుమారి, స్వేత, అరుణ, కృష్ణవేణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ యువకులు

నవతెలంగాణ-మహాదేవపూర్

మంథని నియోజక వర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్టమధు పలిమెల మండలం పంకేనా గ్రామంలో పర్యటించారు. బిఆర్ఎస్‌నాయకులు, స్కూల్ విద్యార్థులు పుట్ట మధు, జక్కు రాకేష్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రేయోభిలాషి ట్రస్ట్ ఆధ్వర్యంలో కేజిబివి పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ఆటవస్తువులు పంపిణీ చేశారు. అనంతరం బిఆర్ఎస్ పలిమేల మండలం పంకేన గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కమ్మల రంజిత్, వార్డ్‌మెంబర్ ఏర్ని సుధాకర్, ఏర్నీ శ్రీను,కమ్మల కమలాకర్, మద్దెల వెంకటి వారితో పాటు సుమారు 20 మంది మంథని నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్,జిల్లా యువ నాయకులు జక్కు రాకేష్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు.

